RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 208 పేజీలు:08 బుధవారం14జనవరి2026

## గ్రామ పంచాయతీలకు

# 277 కోట్లు విడుదల

**ప్రజా గొంతుక డెస్క్** పండుగ రోజు గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున శు భాకాంక్షలు తెలియజేస్తూ రూ.277 కోట్ల నిధుల విడుదలకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు.మేరకు ఆర్థిక శాఖ అధికారులు సోమవారం పంచాయతీలకు రూ.277 కోట్ల నిధులను వెంటనే విడుదల చేశారు. సోమవారం ప్రజాభవన్ లో ఆర్థిక శాఖ అధికారుల ముఖ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.



## మహారాష్ట్రలో మేకల బ్యాంక్...

### మహిళలకు మేకలను ఇస్తున్న బ్యాంక్



**ప్రజా గొంతుక డెస్క్** ఏ బ్యాంకైనా రుణంగా డబ్బు ఇస్తుంది. కానీ మహారాష్ట్రలోని ఓ బ్యాంక్ మాత్రం మేకలను ఇస్తుంది. నగదు బదులు మేకల లావాదేవీలు చేస్తూ మహిళలకు వరంగా మారుతోంది. మహారాష్ట్ర జల్గావ్ సమీపంలోని చాలీస్గావ్‌అబశ్రీశ్రీలో 'గోట్ బ్యాంక్ణ మహిళల సంక్షేమానికి పాటుపడుతోంది. 300 మందికిపైగా పేద వితంతువులు, భూమిలేని భూమిలేని మహిళకు మేకలను పంపిణీ చేసింది. దీని ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన పొందుతున్నారు. ఈ మేకల బ్యాంకును పూణేలోని సేవా సహయోగ్ ఫౌండేషన్ నిర్వహిస్తుంది.ఈ రకమైన రుణం తీసుకోవడానికి వచ్చే మహిళలకు వ్యవసాయం, పశుపోషణలో శిక్షణ ఇస్తుంది. ఆ తర్వాత మేకను ఉచితంగా ఇస్తారు. కానీ ఓ కండీషన్ పెట్టింది. 6 నుంచి 9 నెలల తర్వాత మేకకు పిల్లలు పుడితే, అందులో ఒకదాన్ని బ్యాంకుకు డిపాజిట్‌గా తిరిగి ఇవ్వాలి. అది పెద్దయ్యాక, స్వయం ఉపాధి కోసం మరొక కొత్త సభ్యురాలికి బ్యాంక్ అధికారులు ఇస్తారు. ఇది మహిళలకు ఏటీఎంగా మారింది.

# అధికారులు తమ తీరు మార్చుకోవాలి



**ప్రజా గొంతుక డెస్క్** జవాబుదారీతనానికి సంబంధించిన రియల్ గేమ్ ఇప్పుడు ప్రారంభమయిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. "అధికారులు తమ తీరు మార్చుకోవాలి. మీరేం చేయాలో నేను చెబుతున్నాను. ఒత్తిడి చేస్తున్నాను. ఇంకా మీలో మార్పు రాకపోతే ప్రజలతో ఒత్తిడి చేయించాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మైనారిటీ వెల్ఫేర్, మున్సిపల్, ఆరోగ్యశాఖతో పాటు పలు శాఖలు సీఎ?అబశ్రీశ్రీసఎస్ నిధులను సక్రమంగా ఉపయోగించడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. "ఒకవైపు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంటే, కేంద్రం ఇచ్చే నిధులను ఖర్చు చేయడానికి ఏమిటీ సమస్య? సీఎ?అబశ్రీశ్రీసఎస్ నిధులు ఖర్చు చేయాల్సిన బాధ్యత కార్యదర్శులు, కలెక్టర్లదే. ఈ ఏడాది మార్చి 15 నాటికి ఈ నిధులు మొత్తం ఖర్చు చేయాల్సిందే"నంటూ మరోసారి ఆయన డెడ్‌లైన్ విధించారు.



## లక్షకు పైగా యూఎస్

# వీసాల రద్దు..

**ప్రజా గొంతుక డెస్క్** భద్రతా కారణాలు, చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘనల నేపథ్యంలో యూఎస్ విదేశాంగ శాఖ ఏడాది కాలంలో ఏకంగా 1,00,000 కంటే ఎక్కువ వీసాలను రద్దు చేసినట్లు ప్రకటించింది.రద్దు చేసిన వాటిలో దాదాపు 8,000 విద్యార్థి వీసాలు, 2,500 ప్రత్యేక వర్క్ పర్మిట్లు ఉండటం గమనార్హం. క్రిమినల్ రికార్డులు లేదా చట్టపరమైన నిబంధనలు అతిక్రమించిన విదేశీ పౌరులపై చేపట్టిన చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# వీధికుక్కలు కరిస్తే..

# పరిహారం చెల్లించాల్సిందే

**ప్రజా గొంతుక డెస్క్** వీధికుక్కలు కరిచిన ఘటనలకు భారీ పరిహారం చెల్లించాల్సిందేనని రాష్ట్రాలను సుప్రీంకోర్టు మంగళవారం హెచ్చరించింది. గత ఐదేళ్లుగా వీధికుక్కలపై ఆంక్షలు అమలు చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది.డాగ్‌లవర్స్, వాటికి ఆహారం ఇచ్చేవారు కూడా కుక్క కరిచిన ఘటనలకు 'బాధ్యులు' మరియు 'జవాబుదారీగా' ఉంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. గత ఐదేళ్లుగా రాష్ట్రప్రభుత్వాలు నిబంధనల అమలుపై ఉదాసీనంగా వ్యవహరించినందున పిల్లలు లేదా వృద్ధులకు కుక్కకాటు కారణంగా గాయమైనా, మరణించినా భారీ పరిహారం చెల్లించాల్సిందేనని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు. వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారు బాధ్యులు, జవాబుదారీగా వ్యవహరించాలని అన్నారు. జంతువులను అంతగా ప్రేమించే వారు వాటిని మీ ఇళ్లకు ఎందుకు తీసుకువెళ్లకూడదని ప్రశ్నించారు.వీటి కారణంగా ప్రజలు భయపడుతున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల పిల్లవాడిపై వీధి కుక్కలు దాడి చేసినపుడు వాటికి ఆహారం పెట్టే సంస్థనే బాధ్యుల్ని చేయాలి. ఆ ప్రాణనష్టానికి ఆ సంస్థ బాధ్యత వహించదా, సమస్య పట్ల మేము కళ్లుమూసుకుని ఉండలా అని జస్టిస్ విక్రమ్ నాథ్ ప్రశ్నించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ అభిప్రాయాలతో జస్టిస్ మెహతా ఏకీభవించారు"ఈ కోర్టు కళ్ళు మూసుకుని అన్నీ జరగనివ్వాలా?" అని సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా ప్రశ్నించింది.





# ఆధార్ ఓటీపీ చెల్లదు..

**ప్రజా గొంతుక డెస్క్** బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సులభతరం చేసే దిశగా భారత రిజర్వ్ బ్యాంక్ కీలక అడుగు వేసింది. కస్టమర్లను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చే ప్రక్రియ (ఆన్‌బోర్డింగ్) వేగంగా, సులభంగా, డిజిటల్‌తో పాటు భౌతిక మార్గాల్లో కూడా అందుబాటులో ఉండేలా కేవైసీనిబంధనల్లో పలు సవరణలనుప్రకటించింది.మార్పులు ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల ప్రజలకు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పెద్ద ఊరటగా నిలవనున్నాయి.ఆర్‌బీఐ (కేవైసీ) (సవరణ) ఆదేశాలు-2025 ప్రకారం, ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ, వీడియో కేవైసీ డిజిలాకర్ ద్వారా పత్రాల వినియోగాన్ని మరింత సరళీకరించారు. డీబీటీ, ఈబీటీ, పీఎంజేడీవై వంటి పథకాల ద్వారా తొలిసారిగా బ్యాంకింగ్ సేవల్లోకి అడుగుపెడుతున్న వారికి అడ్డంకులు తగ్గించడమే ఈ నిర్ణయాల ప్రధాన ఉద్దేశం. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను విస్తరించడమే లక్ష్యంగా ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ఆర్బీఐ స్పష్టం చేసింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14
జనవరి2026

## ఎన్ని సార్లు పింఛను అప్లై చేసిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు రైతు బానోతు కిషన్ ఆవేదన



ప్రజా గొంతుక తెలుగు దినపత్రిక రిపోర్టర్ గుగులోతు రమేష్ నాయక్ జనవరి 13జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని ఎర్రకుంట తండాకు చెందిన బానోతు కిషన్ బాబీలియా వయస్సు 60/ సంవత్సరాలు గత 1 సంవత్సరం నుండి మీసేవ నుంచి మొదలు పెడితే ఉన్న అన్ని ఆన్లైన్ సెంటర్లో పింఛన్ గురించి అప్లై చేసిన అలాగే ఎన్నో సార్లు క్యాంపు లకి వెళ్లిన కావాలని రిజెక్ట్ చేస్తున్నారని ఆవేదన చెందుతూ ప్రభుత్వం ఇలా చేస్తే మాలాంటి నిరుపేద వాళ్ళకి దిక్కు ఎవరని కష్టకాల సమయంలో ప్రభుత్వమే మాకు అండగా ఉండకపోతే మా సమస్యలే పట్టించుకోకపోతే అలాగే ప్రభుత్వ అధికారులు కూడా తగిన సమయంలో వారి పనులు చెయ్యక పోతే మేము ఎవ్వరికి చెప్పాలని అలాగే ప్రతి ఊరిలో పింఛన్ గురించి క్యాంపులు నిర్వహించి సరైన టైంలో వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు న్యాయం చేకూర్చాలని లేకపోతే రానున్న కాలంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి విమర్శల బాధలు తప్పవని హెచ్చరిస్తున్నామని బానోతు కిషన్ నాయక్ బాబిలియా ప్రభుత్వ అధికారులకు తెలిపారు

## నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న హెలో హెమ్ పెంతో కోస్తు చర్చి పాపన్నపేట



ప్రజాగొంతుక (పాపన్నపేట జనవరి 13) మండల కేంద్రమైన పాపన్నపేటలో హెలో హెమ్ పెంతో కోస్తు చర్చి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సోమవారం రోజు ఉదయం నుండి ప్రార్థనలు మరియు చర్చి అయ్యగారు తిమోతి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ముఖ్యఅతిథిగా పాపన్నపేట సర్పంచ్ముఖ్యఅతిథిగా పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ చర్చి వేడుకల్లో పాల్గొని నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు శాంతి ప్రేమ కరుణ ప్రతి మనిషి నిత్యజీవితంలో సన్మార్గంలో నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. హెలో హెమ్ పెంతో కోస్తు చర్చి పాస్టర్ తిమోతి గారుగ్రామ సర్పంచ్ పావనినరేందర్ గౌడ్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట గ్రామ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, మాజీ ఉపసర్పంచ్ ఎండి కలిమియా, వార్డు సభ్యులు ఎరోళ్ల రాజు, నిరుడి సునీత హరీష్, వార్డ్ సభ్యులు నిరుడి భూమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసని సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## కైట్ ఫెస్టివల్ లో జాగ్రత్తలు పాటించాలి .

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని లేమూరు గ్రామంలో.. గ్రామ సర్పంచ్ ఎలుక మెఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని లేమూరు గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజను ఉపయోగించకుండా, సాధారణ దారంతోనే భద్రంగా పతంగులు ఎగరవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి పతంగులు ఎగరవేయాలని, చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకుందాం అని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

## శివ యాదవ్ కు లక్ష్మారెడ్డి పరామర్శ



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మొహబత్ నగర్ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ... పార్టీ కోసం నిరంతరం శ్రమించే యువ నాయకుడు, దివ్యాంగుడు శివ యాదవ్ ను పరామర్శించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఇటీవల మూడు చక్రాల బండి స్లీప్ కావటంతో మణికట్టు వద్ద గాయమైనది.కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్నగారు... శివ యాదవ్ నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో శివ యాదవ్ బాగా కష్టపడి పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారని కేఎల్ఆర్ కితాబు ఇచ్చారు.త్వరగా కోలుకోవాలని... మళ్లీ పార్టీకి తనదైన సేవ చేయాలని యాదవ్ ను లక్ష్మారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాకింగ్లో 3,4,17,18,19 వార్డ్ లలో ప్రజలను కలుస్తూ వారి సమస్యలు విని వెంటనే సింగరేణి, మున్సిపల్, విద్యుత్ శాఖ, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులను పరిష్కరించాలని అదేశించారు. చాలావరకు సిసి రోడ్లు డ్రైనేజీలు పూర్తయ్యాయని పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సింగరేణి పట్టా భూముల విషయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్కే 4, అబ్రహం నగర్ లలో త్వరలో ప్రారంభం కాబోయే ఆర్ కే పి ఓ సి పి ఫేస్ 2 పనుల వలన దుమ్ము, దూళి కణాలు ఇళ్లల్లో చేరి జనానికి ఇబ్బంది కలుగుతుందని ప్రజలు కోరగా దానికి మంత్రి స్పందిస్తూ డస్ట్ లెవెల్స్ మానిటరింగ్ చేసి తదుపరి కార్యాచరణలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మందమర్రి జిఎం కి ఆదేశించారు. వర్షాకాలంలో ఫ్లడ్ వాటర్ వల్ల వార్డులలోని లోతట్టు ప్రాంతాలు నీటమునగడం ఇళ్లల్లోకి నీరు చేరడం కల్వర్టు, నాలాలలో చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకుపోగా మున్సిపల్ అధికారులకు వర్షాకాలంలో ప్రత్యేక కార్యచరణగా కేవలం నాలాలు క్లీనింగ్ చేయించి, ఎక్కడైతే అవసరమైన చోట సీసీ డ్రైనేజ్ ని, కల్వర్ట్ లను ముందుగానే నిర్మించుకుని సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మందమరి జిఎం, తాసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజు, విద్యుత్ శాఖ ఏడి , బెల్లంపల్లి ఏసిపి కాంగ్రెస్ నాయకులు డిసిసి అధ్యక్షులు రఘునాథ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య అబ్దుల్ అజీజ్, వార్డు ఇంచార్జిలు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన సర్పంచ్ చంద్రయ్య



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందిన లబ్ధిదారులు నెల్లి గణేష్, నూనె నరసింహ, తీగుల రాజమణి, గడ్డం సుజాత, బక్క వంశీ,చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య,ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్, ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు, మాజీ సర్పంచులు తీగుళ్ల పెంటయ్య ,బక్క శ్రీనాథ్, వార్డు సభ్యులు బక్క మల్లయ్య, దోర్నాల శ్రీనివాస్, చిలువేరు ఓం ప్రకాష్, తీగుల శ్రీనివాస్ మార్కెట్ డైరెక్టర్ బక్క నరసింహ,పార్టీ సీనియర్ నాయకులు బదుల జంగయ్య, నూనె శీను ,తీగుళ్ల నరసింహ , బాలకృష్ణ,డొప్ప బిక్షపతి,బక్క స్వామి,కుందారం మల్లేష్, రామచంద్రం,ఉదర రమేష్, చెక్కరాజు,బక్కసైదులు,ఎలక రాజు వెంకటేశు, భాస్కరాచారి డొప్ప నవీన్ కుమార్,గౌలికర్ ప్రభాకర్,ఘర్ష జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం పత్రాలు అందజేత.



ప్రజాగొంతుక (పాపన్నపేట జనవరి13: )మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంటు ఉచితం ఇచ్చినందున లబ్దిదారులకు బాండు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, మాజీ ఉప సర్పంచ్ ఖలీం మియా, వార్డ్ సభ్యులు ఎర్రోళ్ల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసని సంగమేశ్వర్, వలందీసి శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి యాదవ కురుమ సంఘం ఆధ్వర్యంలో లెటర్ హెడ్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్ జనవరి 13 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని దేవేందర్ నగర్ శ్రీ మల్లికార్జున స్వామి యాదవ కురుమ సంఘం వారు బీరప్ప స్వామి ఆలయ రిజిస్ట్రేషన్, లెటర్ హెడ్ ని కుత్బుల్లాపూర్ మండల్ కురుమ సంఘం అధ్యక్షులు, షాపూర్ నగర్ మాజీ కార్పొరేటర్ బట్ట బాలకృష్ణ కురుమ వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి వారి చేతుల మీదుగా ఈ లెటర్ హెడ్ ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం ప్రతాప్ కురుమ, గాజులరామారం పిఎసిఎస్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు కదులూరి కుమార్, క్యాషియర్ గా మేకల శివకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సింధూల్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ సూరబోయిన లింగమయ్య, నాగేష్, జ్ఞానేశ్వర్, దోగురు నాగేష్, రవి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కోరమీసాల వీరభద్రస్వామి ఆలయ
# అభివృద్ధికి కృషి చేస్తా

**కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకున్న బండి సంజయ్**

**ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు, పూజారులు..**

**స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి...**





ప్రజాగొంతుక భీమదేవరపల్లి మండలం :- కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామిని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ ఈవో కిషన్ రావు, దేవాలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రకృతితో ముడిపడిన ఈ పండుగను తెలుగు ప్రజలందరూ సంతోషంగా, సంబురంగా జరుపుకోవాలని, విదేశీ సంస్కృతికి అలవాటుపడి మన సంస్కృతిని మర్చిపోతున్న ఈ తరుణంలో ముగ్గుల పోటీలు, సంక్రాంతి పోటీలు నిర్వహిస్తూ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు..కొత్తకొండ వీరభద్రస్వామి స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల స్వామి వీరభద్రుడుని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.. కోర మీసాల స్వామి కాబట్టి సమాజాన్ని నాశనం చేయాలనుకునేవాళ్లకు, చెడు ఆలోచనలు ఉన్న వాళ్లలో మార్పు తీసుకొచ్చే స్వామి వీరభద్రస్వామి.. ఈ జిల్లా, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని , ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ మోదీకి అండగా నిలవాలని తెలిపారు.. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు వస్తుంటారని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తూ, భవిష్యత్తులో దేవాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా అని హామీఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, దేవాలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, జిల్లా కౌన్సిలర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, బిజెపి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు..



**రేషన్ షాప్ లో బియ్యం కేంద్ర ప్రభుత్వం ది.**

## సోకు మాత్రం రాష్ట్రానిది.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:) రాష్ట్రంలో రేషన్ షాపుల గురించి కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి సరికాదని పేర్కొన్నారు,రేషన్ షాప్ లలో ఇస్తున్నటువంటి బియ్యం కేంద్ర ప్రభుత్వానిది 5 కిలోల బియ్యం, రాష్ట్ర వాట కేవలం 1కిలో మాత్రమే. ఈరోజు రేషన్ షాప్ లో బ్యాగుల పంపిణీ చేస్తున్నారు అందులో కేవలం ముఖ్యమంత్రి ఫోటో, ఉత్తంకుమార్ రెడ్డి ఫోటో మరియు ఉప ముఖ్యమంత్రి ఫోటోలు మాత్రమే పెట్టడం కరెక్ట్ కాదని హెచ్చరిస్తున్నాం రేషన్ షాపులలో నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టాల్సిందే అని కూడా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో తగిన పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నాం. రైతులను మభ్యపెట్టి రైతుబంధు ఎగనాము పెట్టిన నీకు మున్సిపల్ ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెప్తారని కూడా హెచ్చరిస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## రోడ్డు భద్రతా వారోత్సవాలపై
# అవగాహన సదస్సు



**మనోహరాబాద్ 13జనవరి(ప్రజా గొంతుక)**రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కూచారం గ్రామంలోని రైతు వేదికలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గోగా వారందరితో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. ఈ సదర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ గురించి తెలుసుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎక్కవ శాతం వాహనాలను అధిక వేగంతో,మద్యం తాగి నడపటం వల్ల ప్రాణ నష్టాలు జరుగుతున్నాయని వాపోయారు. రోడ్డుపై వాహనాలను నడిపే వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను నడపాలని సూచించారు. అలాగే కూచారం ఎక్స్ రోడ్ ప్రమాదాలకు గురయ్యే ప్రాంతంగా ఉండడంతో, ఈ సమస్యను ఇప్పటికే మెదక్ జిల్లా పోలీస్ శాఖకు రోడ్డు భద్రతా సమావేశాల్లో ప్రస్తావించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,కార్యదర్శి,యువకులు,ప్రజలు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పెరిగిన భవన
## నిర్మాణ పనుల కూలి రేట్లు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ** ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు వెల్లడి.ఐదుసంవత్సరాల కిందట భవన నిర్మాణ కార్మికుల కూలి రేట్లు పెంచుకోవడం అనే జరిగింది.ఐదు సంవత్సరాలనుండి ఇప్పటివరకు ఎలాంటి చర్చలు జరిపి కూలి రేట్లు పెంచటం జరగలేదు.ఈనెల 10,11,12 తేదీలలో జరిగిన ఐ.ఎఫ్.టి.యు మరియుభవననిర్మాణకార్మికులసమావేశంలోమూడురోజులపాటుచర్చించిపెరిగినధరలకుఅనుగుణంగాన్యాయస్థానాలు తీర్పులకు అనుగుణంగా రోజువారి పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఈ క్రింది విధంగా ధరలను నిర్ణయించి ఆమోదించుకోవడం జరిగింది. 2026 జనవరి నుండి ఇవి అమల్లోకి వస్తాయి. తాపీ మేస్త్రి కి 1100 మగ కూలి 800,ఆడవాళ్ళ 700,మట్టి పనికి 900, కాంక్రీట్ పనికి 900,ఒక ఇసుక ట్రక్ ఒక స్టేర్ కు మోస్తే 1300,ఒక ట్రక్కు కంకర ఒక స్టేర్ కు మోస్తే 1400 ఇవ్వాలని తీర్మానించడం జరిగింది.అనంతరం ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి వేతనాలు పెరగక తినటానికి తిండి లేక అర్ధ ఆకలితోభవననిర్మాణఅడ్డాకార్మికులుజీవనంకొనసాగిస్తున్నారని ఈ మధ్యకాలంలో కూరగాయలు గ్యాస్ బస్సు పెట్రోల్ డీజిల్ రోజువారి నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో అనివార్యంగా ధరలు పెంచుకోవడం జరిగిందని దీనికి వ్యాపార వర్గాలు బిల్డర్లు మేస్త్రీలు ప్రజలు సహకరించగలరని ఈ ధరలను అమలు చేయాలని వారు కోరారు.ఈ ప్రతులను పాల్వంచ ఎస్సై,మున్సిపల్ కమిషనర్,లేబర్ ఆఫీసర్ మణుగూరు,కొత్తగూడెం కి ఇవ్వటం జరిగినది.ఈ కార్యక్రమంలో చర్చలలో మేస్త్రిలు యూనియన్ నాయకులు ఎర్నంశ్రీను,కొప్పులనరసింహారావు,భస్కర్,సురేష్, కొమరం మల్లేష్,లాజర్,కృష్ణ రాములు,నరేష్,లాలు,మహిళలు సెంట్రింగ్,రాడ్ బెండింగ్,ఎలక్ట్రిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మా కుటుంబం పై దోపిడీ అప్పటి
## అరాచకాలు చూడలేకనే ఉద్యమంలోకి వెళ్లాను.
## మాజీ నక్సలైట్ కంకణాల రాజిరెడ్డి.









ప్రజా గొంతుక( జనవరి 13) కాల్వ శ్రీరాంపూర్ : కిష్టంపేట గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు రాష్ట్ర నాయకుడు కంకణాల రాజు రెడ్డి అదే వెంకటేష్ తన సొంత గ్రామానికి వచ్చిన సందర్భంలో, చాలా సంతోషం వ్యక్తం చేశారు. అతని భార్య అండలూరి ఈశ్వరి ఆలయాస్ రాంకో తో కలిసి మాట్లాడారు. అప్పటి పరిస్థితులు, ఉద్యమాలు అరచకాలు, కిష్టంపేట గ్రామ నుంచి నా స్నేహితుడు అయిన ,పల్లెర్ల మొగిలి 1993 లో పీపుల్స్ ఉద్యమంలో కొనసాతుండేవారు, అతని భావనస్ఫూర్తి, అలాగే మా కుటుంబం కూడా దోపిడీకి గురైనది, గ్రామాలల్లో దోపిడీలు అరాచకాలు వెట్టి చాకిరీలు దౌర్జనలు ఇలాంటివి ఎన్నో అప్పుడున్న పరిస్థితుల్లో జరిగేవి, ఇలాంటి విషయాలు మా స్నేహితుడు,నాతో చెప్పడంతో ఉద్యమానికి ఆకర్షణ అయి, నక్సల్ ఉద్యమం వైపు 1997 సంవత్సరంలో వెళ్లడం జరిగిందని మాజీ నక్సలైట్ కంకణాల రాజు రెడ్డి అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మాజీ నక్సలైట్ కంకణాల రాజిరెడ్డి హైదరాబాద్ డిజిపి ఎదుట లొంగిపోయిన విషయం విధితమే, ఈ సందర్భంగా వారి సంధ్య కిష్టంపేట గ్రామంలో మంగళవారం మీడియా సమావేశంలో అతను మాట్లాడుతూ అప్పుడున్న పరిస్థితుల భావజాలంతో, బెట్టి చాకిరి, అరాచకాలు, దోపిడీలు, ఇలాంటి సంఘటనల్లో భాగంగా, మా కుటుంబం కూడా దోపిడికి గురైందన్నారు. అలాగే ఇలాంటి సంఘటనలపై ఉద్యమంలో సాధించవచ్చునని, నా స్నేహితుడు పల్లెర్ల మొగిలి ఉద్యమ స్ఫూర్తి గురించి తెలపడంతో, అతని భావాజాలంతో 1997 సంవత్సరంలో నక్సల్ ఉద్యమం వైపు వెళ్లడం జరిగిందని అన్నారు. ఒకసారి అరెస్ట్ అయిన విషయన్ని కూడా గుర్తు చేశారు. ఉద్యమంలో భాగంగా పెద్దపల్లి, మంథని, మహాదేవపూర్, వరంగల్, కరీంనగర్,ఏటూరు నాగారం, మహదేపుర్, డివిజన్లో పనిచేయడం జరిగిందని తెలిపారు. జీవీభౌ అనే సంస్థలో సెక్రెటరీగా పనిచేశానని వారు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు, అప్పటికే ఉద్యమంలో పనిచేస్తున్న విశాఖపట్నం కి చెందిన రామ్ కీ అలియాస్ అడ్లంగూరి ఈశ్వరి అను ఆమెను2018 వ సంవత్సరంలో వివాహం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఆమె 2013 నుంచి ఉద్యమంలో కొనసాగుతుందని వారు అన్నారు. 28 సంవత్సరాలుగా నక్సల్ ఉద్యమంలో పని చేశానని,ఇప్పుడున్న రాజకీయ సమీకరణలు ఉద్యమ పరిస్థితులలో, సమాజంలో మార్పులు, యుద్ధం పరిస్థితులు, జరిగి నష్టాలు జరుగుతున్నాయి అందులో భాగంగా అనారోగ్య సమస్యలు తలెత్తడంతో, గత కొద్దిరోజులక్రితం హైదరాబాదులో పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోవడం జరిగిందని వారు తెలిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మా సొంత గ్రామమైన కిష్టంపేట గ్రామం లోని మా ఇంటికి రావడం,ఎన్నో సంవత్సరాలుగా చూసిన నా తల్లి, నా కుటుంబ సభ్యుల ఆప్యాయత, అనురాగలతో, పలకరిస్తూ ఆదరించడంతోఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మా ఊరిని చూడడం చాలా ఆనందంగా సంతోషకరంగా ఉంది, గ్రామ ప్రజలు మా ఇంటికి వచ్చి వాళ్ళ ఎలా ఉన్నావ్ బిడ్డ అని పలకరింపులు, నాతోటి స్నేహితులు నా వద్దకు వచ్చి ఆ లింగం చేసుకోవడంతో నా ఆనందానికి హద్దులు లేకుండా పోయిందని వారు అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో భాగంగా ప్రజల వైపు ఉంటూ, నా తల్లి, కుటుంబ సభ్యులతో కలసి సాధారణ జీవితం గడపడానికి ఇష్టపడుతున్నానని వారు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14 జనవరి2026

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమం తప్పదు

## డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ హెచ్చరిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు కొనసాగితే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హెచ్చరించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా చైర్మన్ చత్రు నాయక్ ఆధ్వర్యంలో బల్మూర్ మండలంలోని తుమ్మన్‌పేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం తీసుకొచ్చిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో కొత్త చట్టాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 90 శాతం వాటా ఇవ్వగా, ప్రస్తుతం దాన్ని తగ్గించి 60 శాతం మాత్రమే ఇవ్వాలని చూస్తోందని విమర్శించారు. దీని వల్ల గ్రామీణ కూలీల జీవనాధారం దెబ్బతింటుందని అన్నారు.రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్, రాష్ట్ర ఇన్‌చార్జ్ సుభాష్‌లతో కలిసి మాట్లాడుతూ, ప్రజా ఉద్యమం ద్వారా ఈ చట్టాన్ని పునరుద్ధరించే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురేష్, మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, తిరుపతిరావు, నిరంజన్, అనిల్ గౌడ్, రాంప్రసాద్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

## చేసిన కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్





(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్లపడకల్ నివాసి మోటం సాయిలమ్మ అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. సాయిలమ్మ మరణ వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ వెంటనే స్పందించారు. వారి నివాసానికి చేరుకుని సాయిలమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారిని ఓదార్చారు.నిరుపేద కుటుంబానికి చెందిన సాయిలమ్మ అంత్యక్రియలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, సర్పంచ్ ప్రవీణ్ మానవత్వాన్ని చాటుకున్నారు. తన వంతు సాయంగా రూ.10,000 నగదును తక్షణ ఆర్థిక సాయం క్రింద కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ కి సాయిలమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలకొడిమ సర్పంచ్ దంపతులను సన్మానించిన

# డాక్టర్ ఆర్చ బిషప్ తిమోతి..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్ తాతా సుమతి బాయి, మాజీ జడ్పిటిసి, సీనియర్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాతా భాస్కర్ రావు దంపతులను ఆర్చ బిషప్ డాక్టర్ దారెల్లి తిమోతి, ఇందిరా దంపతులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. తిమోతి దంపతులు సుదీర్ఘ కాలం పాటు ఆ గ్రామంలో పాస్టర్ గా బోధన చేస్తూ గ్రామస్తులతో కలివిడిగా ఉండేవాడు. ఈ నేపథ్యంలో నూతనంగా వారు సర్పంచిగా విజయం సాధించడంతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. వారు కూడా బిషఫ్ దంపతులకు స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనుబోలు సుబ్బారావు, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## సర్పంచిగా పెరిక నాగేశ్వరావు గెలుపు పట్ల మొక్కు

# చెల్లించుకున్న మొక్కా సైదులు..

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

తల్లాడ సర్పంచ్ గా పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) విజయం సాధించడం పట్ల తల్లాడ వాలీబాల్ స్టేట్ ప్లేయర్ మొక్కా సైదులు, పుష్పావతి దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం తల్లాడలోని శివాలయంలో నూటోక్క కొబ్బరికాయ కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారితోపాటు సర్పంచ్ నాగేశ్వరరావు, సుభద్ర దంపతులు తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందరూ కలిసి కుటుంబ సమేతంగా స్వామివారికి పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మొక్క సైదులు మాట్లాడుతూ సర్పంచిగా గెలిస్తే ముక్కు చెల్లించుకుంటానని అనుకున్నానని, దాని ప్రకారం విజయం సాధించడంతో మొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ చేతుల మీదుగా

## క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు

# డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి :

హైదరాబాద్ ఆదర్శనగర్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2026 రాష్ట్ర క్యాలెండర్ యూసుఫ్ గూడా లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూడాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ యాదవుల అభివృద్ధి కోసం చేసే మంచి పనులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ కుమార్ యాదవ్, జిల్లా నాయకులు కొండన్న యాదవ్, శ్రావణ్ యాదవ్, ఎంకే రాజేష్, రమేష్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ లను సత్కరించిన రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

సత్తుపల్లి పట్టణంలో రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల అభినందన సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా తల్లాడ మండలం కొడవటి మెట్ట (రెడ్డిగూడెం)గ్రామ సర్పంచ్ మోదుగు తిరుమలరావుని రాష్ట్ర గృహ నిర్మాణ,రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్,తదితరులు పాల్గొనడం జరిగింది.



## మల్లారం సర్పంచ్ ఉప సర్పంచ్ లను సత్కరించిన రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి .

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

సత్తుపల్లి పట్టణంలో రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల అభినందన సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా తల్లాడ మండలం మల్లారం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ రాష్ట్ర గృహ నిర్మాణ,రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ





ప్రజా గొంతుక జనవరి డివిజన్ రిపోర్టర్ దేవరకొండ జిల్లా నల్గొండ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, దేవరకొండ పట్టణంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ పద్మశాలి మహిళా సంఘం, యువజన సంఘం నిర్వహించిన ముగ్గుల పోటీ స్థానిక కోదండ రామాలయం ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది.ముఖ్యంగా, ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి సభ్యురాలిని ప్రోత్సహిస్తూ, పట్టణ పద్మశాలి మహిళా సంఘం తరపున జ్ఞాపికగా షీల్డ్‌ను బహుమతిగా అందించారు. పండుగ వాతావరణాన్ని పెంపొందించేలా జరిగిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసించారు.న్యాయ నిర్ణేతలుగా కర్నాటి విజయలక్ష్మి, పగిడిమర్రి భార్గవి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గాజుల ఆంజనేయులు, అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్ కుమార్, గౌరవ అధ్యక్షురాలు వనం చంద్రకళ, అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గంజి యాదమ్మ, కోశాధికారి సంగిశెట్టి జోత్స్న, సహాయ అధ్యక్షురాలు ఎషాలు అలివేలు, యువజన అధ్యక్షుడు పగిడిమర్రి సతీష్, ప్రధాన కార్యదర్శి మాకం సాయి, కోశాధికారి పున్న శివ, దువ్వ రాజేష్, చిలువేరు సత్యం, వనం శ్రీనివాసులు, జల్దా భాస్కర్, మాకం చంద్రమౌళి, వనం వసంత, గుర్రం విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలి






ప్రజాగొంతుక (పాపన్నపేట 13 జనవరి) రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలనిమెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అర్రైవ్ అ లీమ కార్యక్రమం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనల పై నేటి నుండి పది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్న తలంపుతో చేపట్టిన వారోత్సవాల్లో బాగంగా మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రమైన పాపన్న పేట గ్రామ పంచాయతీ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం,హెల్మెట్,సీటుబెల్టుఉపయోగించకపోవడంవల్లజరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని తెలియజేశారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లను ఉప యోగించొద్దని, సెల్ ఫోన్ లో ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు కారణంగా ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, మెదక్ రూరల్ సీఐ జార్జ్, పాపన్న పేట ,ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, మాజీ ఉప సర్పంచ్ ఖలీం , వార్డు సభ్యులు, పోలీసు సిబ్బంది, వాహన చోదకులు, ప్రజలు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ తో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: హైదరాబాద్ ఆదర్శనగర్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2026 రాష్ట్ర క్యాలెండర్ ను రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ కుమార్ యాదవ్, జిల్లా నాయకులు కొండన్న యాదవ్, శ్రావణ్ యాదవ్, ఎంకే రాజేష్, రమేష్ నాయకులు పాల్గొన్నారు.

# స్నేహం తోడైతే సాధ్యం కానిది ఏదీ లేదు




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఇద్దరు స్నేహితులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు ఇద్దరు స్నేహితులు ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామంలో స్థిరపడి తండ్రి అయిలి రామలింగయ్య ఆర్ఎంపీగా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఎన్నో కష్టనష్టాలను తాటుకుని తన కుమారుని ఎలాంటి లోటు రాకుండా చదివించిన తండ్రి కష్టాన్ని చూసిన సంజయ్, ఖానాపురం మండలానికి చెందిన అనుముల బాబు ,శ్రీకాంత్ ఇంటర్మీడియట్ నుండి కలిసి చదువుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కలలుకన్నారు నర్సంపేట కళాశాల నుండి కోచింగ్ సెంటర్ వరకు ఎక్కడ చదివినా ఒకరికి ఒకరు తోడుగా ఉండి, ఇద్దరు సహకారం తీసుకుంటూ, తమ లక్ష్యాన్ని చేరుకున్నారు వీరి నమ్మకశీ, పట్టుదల, కలిసి చదువుకునే అలవాటు వీరి విజయానికి కారణమయ్యాయి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఒకరికి ఒకరు ధైర్యం చెప్పుకుంటూ ప్రోత్సహించుకున్నారు చివరకు అంకిత భావం పలించి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు గతం లో ఈ ఇద్దరు కూడా హెల్త్ డిపార్ట్మెంట్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా జనగామ జిల్లా లో విధులు నిర్వహించారుప్రస్తుతం ఎంహెచ్ ఎస్ఆర్బి 2024 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 రిక్రూట్మెంట్ లో భాగంగా అయిలి సంజయ్ భద్రాద్రి జోన్ లో 14 వ ర్యాంక్ సాధించి చెన్నరావుపేట పీహెచ్ లో పోస్టింగ్ తీసుకున్నారు, అనుముల శ్రీకాంత్ జోన్ 73 వ ర్యాంక్ సాధించి మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి పోస్టింగ్ తీసుకున్నారు చిన్న కొర్పోల్ , ఖానాపూర్, లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, అబినందనలు తెలిపారు స్నేహం అంటే సమయం గడపడం మాత్రమే కాదు, కలిసి కలలు కనడం, కలలు నెరవేర్చుకోవడం, అని ఈ ఇద్దరు స్నేహితులు చెప్పడం విశేషం వీరి విజయగాథ ఇప్పుడు యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది

## కొత్తకొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన

### దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ రామకృష్ణారావు..



ప్రజాగొంతుక భీమదేవరపల్లి:-ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు, జాతర ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ రామకృష్ణారావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనాలు అందించి శాలువాతో సన్మానం చేసి స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. జాతర నిర్వహణపై మాట్లాడుతూ జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, క్యూ లైన్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.జాతర ప్రాంగణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతరను విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్ రావు, అర్చకులు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు..

# స్వామి వివేకానంద 25వ సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీల ప్రారంభం -- పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం పెంద్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ చాలెంజ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్ణ లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం...పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగ్గిరెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## వైభవంగా మహాలింగార్చన, లక్ష బిల్వార్చన.



ప్రజాగొంతుక భీమదేవరపల్లి:- హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ అర్చకులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాలింగార్చన, లక్ష బిల్వార్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం, భక్తుల సౌభాగ్యం కోసం అర్చక బృందం వేద మంత్రోచ్చారణల మధ్య లక్ష మారేడు దళాలతో స్వామివారికి అర్చన చేశారు. శివలింగానికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించి, రంగురంగుల పుష్పాలతో అలంకరించారు.
ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14 జనవరి2026

### కేంద్ర మంత్రిని సన్మానించిన పడమటి తండా

# సర్పంచ్ వినోద్ రాథోడ్



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెండ్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ ఘనంగా స్వాగతం పలికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరియు శ్రీరాముల యాదవ్, జిల్లా అధ్యక్షులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, దేశ్య నాయక్, రవి నాయక్, భాస్కర్, సురేష్, మోహన్, తో పాటు గ్రామంలో ఉన్న బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



# మా ఊరి రోడ్డు బాగు చేయాలని

## ఎమ్మెల్యే మాధవ రెడ్డికి వినతి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్నకోర్పోల్ నుండి సూరిపల్లి వరకు రోడ్డు మార్గం చాలా అధ్వానంగా మారిందని చిన్న కొర్పోల్ గ్రామ ప్రజలు గత 10 సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్నారని దయచేసి మా ఊరి రోడ్డును బాగు చేయాలని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ భానోత్ అనిత బద్రు నాయక్, చింతల వేణుగోపాల్, పబ్బతి సుధాకర్, బానోత్ కృష్ణ, ఎమ్మెల్యే మాధవరెడ్డికి విజ్ఞప్తి చేశారుఅదేవిధంగా గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిందని సీసీ రోడ్లు లేవని డ్రైనేజీ సిసి రోడ్లకు 40 లక్షలు సాంక్షన్ చేయాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా చిన్న కొర్పోల్ నుండి నాగారం పోయే రోడ్డు పనులు చేపట్టిలని విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే మాధవ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులకు ఫోన్ చేసి చిన్న కోర్పోల్ సూరుపల్లి రోడ్డును పరిశీలించి తక్షణమే రోడ్డు పనులు మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అదేవిధంగా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు పండగ తర్వాత సాంక్షన్ చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

### అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్మించుటకు భూములిచ్చిన

# రైతులందరికీ ధన్యవాదములు





జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ముగ్దం నగర్ లో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు కు భూములు ఇచ్చిన రైతులతో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అర్హతలు మేరకు భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఇందిరమ్మ ఇల్లులు అలాగే ఈ ప్రాంతానికి స్మశాన వాటిక మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టకి తీసుకొని వచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూఈ ప్రాంతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్మించడం ద్వారా రైతులకు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఆధునాతన వ్యవసాయం కొరకు అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించవచ్చని అలాగే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని భూములు కోల్పోయిన వారందరికీ న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు కోరిన ఉద్యోగ అవకాశాలుయూనివర్సిటీ అధికారులతో మాట్లాడుతానని అలాగే ఇందిరమ్మ ఇల్లులు,స్మశాన వాటిక మంజూరు కొరకు తప్పకుండా నా వంతు ప్రయత్నం చేస్తానని సానుకూలంగా కలెక్టర్ స్పందించారు.అక్కడే ఉన్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్ లు ఇచ్చి బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ప్రొబెషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ,డి టి నాగేందర్,ఆర్ ఐ షరీఫ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# కురుమ యువ చైతన్య

## సమితి క్యాలెండర్ ఆవిష్కరణ.

ప్రజా గొంతుక చేర్యాల : కురుమ యువ చైతన్య సమితి (కేవైసీఎస్) 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల కేంద్రంలోని బీరప్ప దేవాలయం వద్ద మంగళవారం కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవైసీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీస సత్యనారాయణ, కేవైసీఎస్ మండల అధ్యక్షుడు అందె అశోక్ మాట్లాడుతూ రాష్టంలో అత్యధికంగా ఓటు బ్యాంకు కలిగిన కురుమలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఎదగాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య,కోనపురి సాంబశివుడు, బెల్లి లలితక్క, చుక్క సత్తయ్య ల పోరాట యోధుల స్పూర్తితో యువత చతన్యవంతమై కురుమలు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించాలని, దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, 2వ విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ శెట్టె కొమురయ్య, మండల అధ్యక్షుడు శెవల్ల రాజయ్య, మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, కొమురవెల్లి మండల అధ్యక్షుడు అత్కూరి జయరాములు, ఏఎంసీ డైరెక్టర్ బండారి కనకయ్య, బండారి అంజయ్య, నంగి కనకయ్య, గౌండ్ల శ్రీనివాస్, బండారి సిద్ధులు, బండారి శ్రీశైలం, ఎగుర్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోఉద్యమకారుల

# బతుకు ఆగమేనా



నిజమైన ఉద్యమకారులను గుర్తించండి సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ జనవరి 13 ప్రజా గొంతుక ప్రతినిధి త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు ఆగమేనా అని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆరోపించారు త్యాగాలు అంటేనే తెలంగాణ తెలంగాణ అంటేనే పోరాటాలు అలాంటి తెలంగాణ రాష్ట్రంలో విరోచితమైన పోరాటాలు చేసి పోలీసుల లాటిలు తూటలకు బెదరకుండా జైలు జీవితాలను అనుభవించిరాష్ట్రాన్ని సాధించిన సాధకులు నేటికీ వారి జీవితాలు చింద్రమై రోడ్డున పడ్డారు తెలంగాణ వ్యతిరేకులు భోగాలు అనుభవిస్తున్నారు ఇవన్నీ చూసిన ఉద్యమకారులు గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ఉద్యమకారుల పాత్ర కీలకమని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు



# అంబేద్కర్ యువజన సంఘం

## అధ్యక్షునికి సన్మానం

ప్రజా గొంతుక / మల్యాల జనవరి 13 అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునికి సన్మానంనూతనంగా మల్యాల మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా ముత్యంపేటకు చెందిన పూడూరు.గంగస్వామి ఎన్నికైన సందర్భంగా. ముత్యంపేట సర్పంచ్ దారం. ఆదిరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని.మల్లేశ్వరి-శ్రీనివాస్, మరియు మ్యక లక్ష్మణ్. తాళ్ల హరినాథ్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ చీరల పంపిణీ

ప్రజా గొంతుక / మల్యాల జనవరి 13 మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిని కార్యక్రమం మేజర్ గ్రామ సర్పంచ్ బొట్ల జయ-ప్రసాద్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ మరియు ఈ ఓ. వార్డ్ సభ్యులు పాల్గొన్నారు



# రొయ్యపిల్లలు విడుదల

## చేసిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

ప్రజా గొంతుక జనవరి 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండల పరిధిలో ముకమామిడి పంచాయతీ లో ఉన్న ముకమామిడి ప్రాజెక్టు లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100% సబ్సిడీతో మత్స్యకార సొసైటీ రైతులకు విడుదలైన లక్ష రొయ్య పిల్లలను ముకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి చేతుల మీదిగా మంగళవారం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల మత్స్యశాఖ అధికారులు మీడియం మంగరాజు కుంజ సూర్యప్రకాష్ మరియు సంఘ సభ్యులు కీసరి వెంకటేశ్వర్లు కోర్సా నాగేశ్వరావు కీసరి రాములు పైదా కోటేష్ మరియు రైతులు సున్నం వీరస్వామి మడకం రాజులు గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తుప్రాఖుర్దు

## గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి



వీధి దీపాల ఏర్పాట్ల లో నిమగ్నమైన పాలకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుప్రాఖుర్దు గ్రామ సర్పంచ్ రాజు గల్లూరి మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తాం అంటూ డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల సమస్యలు, ఎలాంటివి మా దృష్టికి వచ్చిన వెంటనే మా పాలకవర్గం పూర్తిగా వార్డులలో తిరుగుతూ సమస్యలు పరిష్కారం చేయడమే గ్రామ లక్ష్యంగా ముందుకు కొనసాగుతాం మండల కేంద్రంలోని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు పనులలో.. గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు దగ్గరుండి పనులు చూసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# 'అరైవ్ - ఎలైవ్ణ నిరంతర రోడ్డు భద్రత ఉద్యమం.





రోడ్డు ప్రమాదాల రహిత సూర్యాపేట జిల్లా కోసం పౌరులు బాధ్యతగా వ్యవహరించాలి. జిల్లా ఎస్పీ కె. నరసింహ ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ 'అరైవ్ – ఎలైవ్ణ (సురక్షిత గమ్యం – సజీవ ప్రయాణం) అనేది కేవలం ఒక్క రోజు కార్యక్రమం కాదని, నిరంతర సామాజిక ఉద్యమమని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలో కిరాణా ఫ్యాన్సి మర్చంట్ హాల్ నందు నిర్వహించిన రోడ్డు భద్రతా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అరైవ్–ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు,ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండడం,ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో అరైవ్ – ఎలైవ్ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఇది ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలో ప్రతి మండలంలో పోలీసులు పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత పట్ల పౌరులకు విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని వ్యక్తం చేశారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతక మవుతోందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా, వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని,రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని అన్నారు.మద్యం సేవించి వాహనం నడిపేవారి పట్ల రాజీలేని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్ణ (రహదారి హీరో) అని ఆయన అభివర్ణించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలు బాధ్యతగా మెలగాలని ఎస్పీ కోరారు. అంతరం రోడ్డు భద్రత పట్ల ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, పౌరులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇంచార్జీ ఆర్టీవో జయప్రకాష్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టిసి డిఎం సునీత, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంఓ గీతావాణి, ఆర్ఐఓ ప్రశాంతి,ఎస్ఐ లు సాయిరాం, ఏడుకొండలు మహేందర్,ఐలయ్య, వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.



# ముత్యంపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ

ప్రజా గొంతుక / మల్యాల జనవరి 13 మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ దారం ఆది రెడ్డి. మార్కెట్ కమిటీ చెర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్. ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెబర్స్. ప్రజా ప్రతినిధులు. మహిళా సంఘ వివో లు. తదితరులు పాల్గొన్నారు




# నిత్య అన్నప్రసాదంకు వితరణ.

ప్రజా కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మహారాజ పోషకులుగా తమ వంతు ఆర్థిక సహాయంగా రచ్చ అనిత భాస్కర్, సిద్దిపేట వాస్తవ్యులు రూ. (100116/–) అందజేశారు. నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి దేవాలయం తరఫున స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం, మరియు చిత్రపటాన్ని, వేద ఆశీర్వచనం ను ఆలయ అర్చకులు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లన్న కులదైవమని, కచ్చితంగా కోరికలు నెరవేరుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దామేర గ్రామానికి చెందిన బోరం కౌసల్య కు మునుగోడు సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన కల్యాణ లక్ష్మి ఒక లక్ష (100000/–) రూపాయల చెక్కును మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు దామేర గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్ రావు వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్కి దిలీప్ మున్సిపల్ నాయకులు రావుల స్వామి చింతల సాయిలు బత్తుల విప్లవ్ పెదగొని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనే ప్రసవం అయిన వైద్యాధికారి డా. సృతి.

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలపై నమ్మకాలను పెంచడం లో భాగంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ వైద్యాధికారిని గా పనిచేస్తున్న డాక్టర్ ఆర్.శృతి– చంద్రశేఖర్ మొదటి కాన్పు నొప్పులతో మంగళవారం ఉదయం 4:20 గంటలకు ఉమ్మనీరు అంతా కోల్పోయి నేరెడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగింది వెంటనే స్పందించిన వైద్య సిబ్బంది డాక్టర్ పున్న నాగిని బృందం మరియు సిబ్బంది అంతా సకాలంలో స్పందించి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి మధ్యాహ్నం 1: 55 నిమిషాలకు పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది.బిడ్డ 2.8 కేజీల బరువు తో తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉన్నారు.పనిచేస్తున్న ఆసుపత్రిలోనే ప్రసవం కావటం ప్రజలందరికీ ఆదర్శంగా ఉండాలని తనకు సురక్షిత సాధారణ ప్రసవం చేసిన డాక్టర్ నాగిని కి మరియు పిహెచ్ సి సిబ్బందికి డాక్టర్ శృతి వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి





జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా,మఠం పల్లి మండలం,మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ మట్టపల్లి లో గవర్నర్ రాక ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా కలెక్టర్ కు ఆలయ పండితులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను,ధర్మకర్తలను ఆదేశించారు. మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు,కాలువలు,నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని, రోడ్ల పై ఎక్కడైనా గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని,అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండడమే కాకుండా, అత్యవసర మందులు,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ హెలి ప్యాడ్, పార్కింగ్,ట్రాఫిక్, బందోబస్తు చూసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్ కుమార్, ఈవో జ్యోతి, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలు అందజేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల ని పరిశీలించిన పెద్దగోని మౌనిక గౌడ్

ప్రజా గొంతుక న్యూస్:'( చౌటుప్పల్) స్థానిక చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి మాట్లాడుతూ పేదల కండ్లలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ లక్ష్యం అని మౌనిక గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల సాయిలు,మాదాని రాధ,పెద్దగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, వార్డు అధ్యక్షులు ఎస్ కె యూసుఫ్, ఐఎన్టీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, మణి చరణ్, రహమాత్ తదితరులు పాల్గొన్నారు

# చింతిర్యాల పంచాయతీలో గృహజ్యోతి పథకంలో బాగశీగా సర్పంచ్ శ్రీమతి ఏనిక ఉషారాణి గృహజ్యోతి లబ్ధిధారులకు ఉచ్చితవిద్యుత్‌పత్రాలు





అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/14 పంపిని చెయ్యడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రివర్యులు .భట్టి విక్రమార్క మరియు స్థానిక పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సాధన తో ప్రభుత్వం ఇచ్చిన హామీ లో భాగంగా గృహజ్యోతి పథకం కింద చింతిర్యాల పంచాయతీలో 220 ఉచిత విద్యుత్ కనెక్షన్ లు ఇవ్వడం జరిగింది.నెలకు రూ.150000/– ఖర్చు తో ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతూంది.ప్రతి ఇంటిలో వెలుగును నిశీపినటువంతి ఈ ప్రభుత్వానికి ప్రభుత్వ పాలన అందిస్తున్నటువాంటి .గౌ. ముఖ్యమంత్రి వర్యులు , విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మరియు స్థానిక పినపాక శాసన సభ్యులు నా తరువాత మరియు చింతిర్యాల పంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక ధాన్యవాదాలు .ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ యక్కటి పున్నారెడ్డి , ఏనిక రవి ఎంపీటీసీ,వార్డు సభ్యులు,విద్యుత్ శాఖ సిబ్బంది ఎల్ ఐ, అకౌంటెంట్,కాంగ్రెస్ నాయకులు గంగుల పకీరయ్య,కుంజా నాగేశ్వరరావు,దురగారావు మరియు లేడీస్ తధితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14 జనవరి2026

# జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ప్రజా గొంతుక న్యూస్ఉద్వాహిత :(చౌటుప్పల్) చౌటుప్పల్ విద్యానగర్ కాలనీ లో జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జిల్లా ఐద్వా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియాంక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక విచ్చేశారు.సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల్లో ఎన్నో తెలివితేటలు సృజనాత్మకత ఉన్నాయని వాటిని వెలికి తీయాలని కేవలం వంటింటికి మాత్రమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని ఆడవారు ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ వహించొద్దని ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాయాలను వ్యతిరేకించాలని ప్రభుత్వాలు ఉచిత విద్య అందరికీ అందుబాటులో ఉండాలని అంతేకాక ఆడపిల్లల్ని పుట్టనిద్దాం పెరగనిద్దాం అని వివరించారు అంతేకాక మహిళల హక్కులు యధావిధిగాఅమలు చేయాలని వారికి చదువుకునే హక్కు ఉద్యోగం చేసే హక్కు ఉందని, ముగ్గులు వేసిన మహిళా మణులను చాలా అందంగా వేసి వారి యొక్క ప్రతిభను చాటుకున్నారని చెప్పారు.తర్వాత ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కమిటీ తరపున ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నామని మహిళలు అని రంగాల్లో రాణించాలని ఐత్వ జాతీయ మహాసభలలో మహిళా మణులు పాల్గొనాలని మహిళా హక్కుల్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని మనువాదాన్ని తిప్పి కొట్టాలని మనువాదం మహిళల హక్కులను అణచివేస్తుంది ఇప్పటికీ కొంతమంది బాలికలు చదువుల మధ్యలో ఆపేసి ఇంటికి పరిమితం అవుతున్నారని, అతివల అందరూ వారి హక్కుల్ని కాపాడుకోవాలని తెలియజేశారు విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు జయమ్మ, రేష్మ,రజిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలిసిన జనగామ డీసీసీ అధ్యక్షురాలు.

ప్రజా గొంతుక చేర్యాల : జనగామ డిసిసి అధ్యక్షురాలుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీమతి లాకవత్ ధన్వంతి మరియు పిసిసి సభ్యుడు లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంను, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగపురి రాజలింగం మాట్లాడుతూ ప్రస్తుత జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు, రాబోయే మున్సిపల్ ఎన్నికలు, మరియు జెడ్పిటిసి ఎంపిటిసిల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ అవకాశాలపై చర్చించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అందరినీ సమన్వయం చేసి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా కృషి చేయాలని జనగామ డిసిసి అధ్యక్షురాలు లాకవత్ ధన్వంతీ లక్ష్మీనారాయణ కు తగుచూచనలు మరియు సలహాలు నాగపురి రాజలింగం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట శ్రీ ఆంజనేయ అయ్యప్ప స్వామి దేవాలయంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అచ్చంపేట శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథలయ ఛైర్మెన్ గంగాపురం రాజేందర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. దేవాలయ అధ్యక్షులు కపిలవాయి మహేష్, అంజనీమాత సేవాసమితి అధ్యక్షురాలు శ్రీమతి రాజపుత్ర సునీతాబాయిలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సక్రమంగా జరిగింది.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. మహిళా గౌరవం, రైతు సమస్యలు, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక అంశాలను ముగ్గుల రూపంలో ప్రతిబింబించడం విశేషంగా నిలిచింది. అతిథులు ముగ్గులను తిలకించి పాల్గొన్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలుప్రథమ స్థానం -- శ్రీదేవి అఖిల,ద్వితీయ స్థానం -- చిత్ర,తృతీయ స్థానం -- సరితా యోగశ్రీ, ప్రత్యేక బహుమతులు -- స్వప్న, మేఘన, వీణ పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు, అతిథులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ అలయెన్స్ అచ్చంపేట అధ్యక్షుడు మండికారి బాలాజీ, శ్రీ భ్రమరాంబిక దేవాలయ అధ్యక్షుడు పోకల శ్రీధర్, కోశాధికారి కేతేపల్లి వెంకటేష్, శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయం మామిల్లపల్లి డైరెక్టర్ స్వరూప పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా అలివేల సాయిజ్యోతి వ్యవహరించారు.అంజనీమాత సేవాసమితి గౌరవ సలహాదారు బీసం ఆంజనేయులు, గో రక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్, దేవాలయ ఉపాధ్యక్షులు రాజశేఖర్, తీగల శ్రీనివాసులు, సేవాసమితి సభ్యులు ఓబులశెట్టి హేమలత, వడిత్యవత్ మంగమ్మ, చంద్రకళ, రాజపుత్ర సంగీతాబాయి, కవిత, దుర్గాబాయి, అశ్విని, సీత, సాయిలీల, సబితాబాయి, సనాతన ధర్మ అలయెన్స్ కమిటీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాచులూరు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రాసులూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ తీగమల సుమలత కృష్ణ ఆధ్వర్యంలో బాల బాలికలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది అనంతరం క్రికెట్ కబడ్డీ ఆట పోటీలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం పెద్దలు యువత గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది

# భూపతిపూర్ స్వయంభు శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని స్వయంభూ శ్రీ భూ నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ధనుర్మాసోత్సవం ఘనంగా అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడుతోందిగోదా రంగనాయక స్వామి ఆశీర్వాదంతో గోదా దేవి ధనుర్మసా వ్రతం విజయవంతంగా కొనసాగుతూ, భోగి పండుగ బుధవారం రోజున స్వామివారి తిరు కళ్యాణ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా, సంప్రదాయపూర్వకంగా నిర్వహించనున్నారు. అమ్మవారు 30 రోజుల పాటు స్వామివారి ధనుర్మాస వ్రతాన్ని ఆచరించి రోజుకొక పాశురమును అనుసందిస్తూ రంగనాథ స్వామిని కళ్యాణం చేస్కుని స్వామి లోనే ఐక్యమవడం జరుగుతుంది లోక కళ్యాణార్థం జరిగే ఇట్టి కార్యక్రమంలో వివాహం, సంతానం, ఉద్యోగం, ఆయురారోగ్యాములు కాంక్షించే వారు ఈ వ్రతాన్ని ఆచరించి వ్రత ఫలితాన్ని పొందవచ్చునని ఆలయ అర్చకులు శ్రీమాన్ బండవరం శ్రీనివాసస్వామి తెలిపారు పూజార్చనలు మరియు వ్రత కార్యక్రమాలు గ్రామస్థులు, భక్తులు, సందర్శకులందరికి ఉల్లాసంగా, పవిత్ర అనుభూతిని అందిస్తున్నాయిభక్తులందరు ఇట్టి కల్యాణోత్సవంలో పాల్గొని, స్వామి అనుగ్రహాన్ని పొందాలని భక్తులందరి ఉత్సాహంతో ఈ కార్యక్రమం మరింత వైభవంగా, సంప్రదాయ సౌభాగ్యంతో కొనసాగుతుంది. స్వామివారి దివ్య దర్షణ భాగ్యంతో భక్తులు పరమ శాంతి, సుఖ సంతోషాలను, ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యములను పొందుతారని భగవత్ కృప అందరికి కలగాలని ఈ లోక కళ్యాణ కార్యక్రమంలో అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని గోదా రంగనాయక స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు బండవరం శ్రీనివాసస్వామి, ఆలయ అర్చకులు



# కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వారి ఆదేశాల మేరకు చౌటుప్పల్ వివిధ గ్రామాలకు మరియు మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ లక్ష్మి 49 మరియు సీఎం రిలీఫ్ ఫండ్ 34 చెక్కులను అందించారు., ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎమ్మార్వో వీర బాయ్,మునుగోడు నియోజక వర్గం సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, రెవిన్యూ అధికారులు బాణాల రామ్ రెడ్డి, సుధాకర్ రావు,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, జిపిఓ లు మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక సరఫరాలో టోకెన్ పద్ధతిని ఎత్తివేయాలి.

ప్రజా గొంతుక చేర్యాల : మండల కేంద్రంలోని ఆకునూరు గ్రామంలో పెద్దవాగు నుండి గ్రామ ప్రజలు వినియోగించుకునే ఇసుక కు పెట్టిన టోకెన్ పద్ధతి ఆంక్షలు ఎత్తివేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలని బీఆర్ఎస్ ఆకునూరు గ్రామ నాయకులు శనిగరం లక్ష్మణ్, జంగిటి భిక్షపతి, మల్లమారి నవీన్ కుమార్, ముచ్చాల వంశీ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎలాంటి ఆంక్షలు లేకుండా సరఫరా కొనసాగించామని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టోకెన్ పద్ధతిని పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గ్రామ పరిధిలో ఉన్న గృహ నిర్మాణాలు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, ఇతర ప్రజల అవసరాల కోసం వినియోగించుకునే ఇసుకకు ఎన్నడూ లేని విధంగా ఆంక్షలు పెట్టి లబ్ధిదారులను గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్యపై అధికార పార్టీ నాయకులు, అధికారులు తక్షణమే స్పందించి టోకెన్ పద్ధతిని రద్దుచేసి యధావిధిగా పాత పద్ధతిలోనే ఇసుక రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇటీవల జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కౌడిపల్లి సర్పంచ్



కౌడిపల్లి జనవరి 13 ( ప్రజా గొంతుక )పత్రికా రంగంలో మరింత ప్రగతి సాధించాలని కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు.మంగళవారం కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలుగు దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆ పత్రిక ఎడిటర్ సుగ్రీవుడు ముదిరాజ్, గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ తో స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూౌప్రజాజ్వాల దినపత్రిక విభిన్న కథనాలతో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తోందన్నారు. పత్రికా రంగంలో వేగంగా ముందుకు సాగుతూ విశేష ఆదరణ పొందుతుందని కొనియాడారు.అనంతరం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్‌ను ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ఎడిటర్ సుగ్రీవుడు ముదిరాజ్‌ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్, మురళి నాయక్, ప్రజాజ్వాల రిపోర్టర్ చంద్రం సుభాష్ గౌడ్, జర్నలిస్టులు మల్లేష్, రవిగౌడ్, అన్వర్, శరత్ కుమార్, నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, రాగుల భూమయ్య పటేల్, వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# చింతిర్యాల కాలనీ లో పశువులవైద్య శిభిరం నిర్వహించడం జరిగింది

అశ్వాపురం మండలం ప్రజా గుంతక న్యూస్ జనవరి/14 మండలం పరిధిలో గల చిత్రాల కాలనీ పశుగానాభివృద్ధి సంవస్థ వారి సహకారం తో మండల పశు వైద్యాధికారి అయినా.. రూబీనా ఫర్ హిన్ బేగం అద్వర్యం లో పశువులకు వైద్య శిభిరం నిర్యహించడం జరిగింది ఈ శిభిరం లో గేదె లకు గర్భ కోశ వ్యాధులకు చికిత్స చేసి దూడలకు, మేకలకు, నట్టల నివారణ మందులు తాపించి వాటి పోషణకు సంబంధించిన సలహాలు సూచనలు రైతులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో చింతిర్యాల కాలనీ గ్రామ సర్పంచ్ కోర్సా అలివేలు, ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్, వార్డ్ సభ్యులు రావులపల్లి వెంకట నర్సయ్య,గోపాల మిత్ర సూపర్ వైజర్. జక్కరయ్య, పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ ఎ. అరుణ, ఓఎస్. రాజబాబు, గోపాల మిత్ర అలవాల నాగరాజు,గాడిద మహేష్ మల్లెల మదుగు ఉపసర్పంచ్, అరవింద్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పెద్దపల్లి మార్కెట్ యార్డ్‌కు ఐదు రోజుల సెలవులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి క్రయవిక్రయాలకు సంబంధించి రైతులకు ముఖ్యమైన సమాచారం. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా బుధవారం, గురువారం, శుక్రవారం రోజులతో పాటు సాధారణ సెలవులైన శని, ఆదివారాల కారణంగా వరుసగా ఐదు రోజుల పాటు మార్కెట్ యార్డ్‌కు సెలవులు ప్రకటించబడినవి. అందువల్ల తేదీ 14 జనవరి 2026 (బుధవారం) నుండి 18 జనవరి 2026 (ఆదివారం) వరకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు--క్రయవిక్రయాలు నిలిపివేయబడును. రైతులు ఈ విషయాన్ని గమనించి, తమ పత్తిని మార్కెట్‌కు తీసుకురావడం వాయిదా వేసుకోవాలని కోరడమైనది. సెలవుల అనంతరం మార్కెట్ యార్డ్‌ను తిరిగి సోమవారం తేదీ 19 జనవరి 2026 రోజున పునః ప్రారంభించబడును. కావున రైతులు, వ్యాపారులు, దళారులు ఈ సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించగలరని విజ్ఞప్తి. --- ప్రవీణ్ రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పెద్దపల్లి.




# కట్టా గాంధీ పార్థివ దేహానికి నివాళు లర్పించిన సిపిఎం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర :బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన అహర్నిశం పోరాడిన సిపియం యోధుడు, మధిర మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కట్టా గాంధీ వారి స్వగ్రామం పోచారం లో కన్నుమూశారు. కట్టా గాంధీ గారి పార్థివదేహానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బండి పద్మ, మడిపల్లి గోపాలరావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, మెరుగు సత్యనారాయణ, ఎం సుబ్బారావు, మాది నేనే రమేష్, బొంతు రాంబాబు, తాతా భాస్కరరావు, సేలం నరసింహారావు పడకంటి మురళి మందా సైదులు పాపినేని రామనర్సయ్య మండవ ఫణీంద్ర కుమారి మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు నాయుడు శ్రీరాములు కుక్క మోహన్ రావు అంగడాల అమరయ్య షేక్ వద్దండి సాహెబ్ గౌరరాజు ధనలక్ష్మి బాజినేని వెంకట నరసయ్య అంకె నాగ శీను సిపిఎం పార్టీ రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. కట్టా గాంధీ కుమారులు లాయర్ పూర్ణచంద్రరావు, రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం బాధ్యులు కట్టా సుధీర్ లను పరామర్శించి, సానుభూతి తెలిపారు.



# కొబ్బరి కాయలు పూజసామాగ్రివేలం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) శ్రీ ఆందోళన దేవస్థానం దండు మల్కాపురం గ్రామం చౌటుప్పల్ మండలం నందు2026-27 సంవత్సరములకు కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే వేళము నిర్వహించగా సి. కార్తీక్ మహబూబ్నగర్ వారు రూపాయలు46,05,000/- దక్కించుకున్నారని కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు గారు తెలియజేసినారు. పర్యవేక్షణ అధికారిగా బాలకృష్ణ గారి సమక్షంలో నిర్వహించగా కిరాణా జనరల్ స్టోర్ నిర్వహించు కొనుహక్కు వేలమునకు ఇద్దరు మాత్రమే పాల్గొనడం వలన వాయిదా వేయడమైనది ఈ కార్యక్రమం నందు గ్రామ సర్పంచ్ గిరకటి నిరంజన్ గౌడ్ గారు మరియు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# కొలనూర్‌లో సమ్మక్క--సారలమ్మ తల్లుల దర్శనం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ సమ్మక్క--సారలమ్మ తల్లులను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. గ్రామంలో సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని, ప్రజలందరిపై తల్లుల ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మక్క--సారలమ్మ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయ విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర సంప్రదాయాలను తరతరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, యూత్ నాయకులు యాసం ప్రదీప్, అంతగిరి సందీప్, దేవరకొండ అరవింద్‌తో పాటు గ్రామ నాయకులు ఇటికల సంపత్ పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తుల నినాదాలతో ఘనంగా జరిగింది.

## మొండికుంట ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో

# తాగునీటి బోరింగ్‌నిలిచిపోవడంతో భక్తులకు ఇబ్బందులు





అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/14 మొండికుంట గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి బోరింగ్ సుమారు రెండు నెలలుగా పనిచేయకపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ బోరింగ్ గుడికి వచ్చే భక్తులతో పాటు రైతు వారీగా రహదారి ప్రయాణికుల తాగునీటి అవసరాలను తీర్చే ముఖ్య వనరుగా ఉంది. గుడికి నిత్యం భక్తులు దర్శనార్థం విచ్చేస్తుండగా, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే తాగునీటి బోరింగ్‌ను మరమ్మతులు చేయాలని మొండికుంట గ్రామస్తులు కోరుతున్నారు. భక్తుల సౌకర్యార్థం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు



# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల ఆధ్వర్యంలో దిన చర్య పుస్తకం(డైరీ)ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమం నకు సంఘం అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. నూతన డైరీ ని చౌటుప్పల సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య స్వాగతఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ తో పాటు కాలమానిని మరియు సంఘ సంవత్సర ప్రణాళికలు ఆవిష్కరించడం జరిగింది. రిటైర్డ్ ఉద్యోగులకు ఆఫీసర్ భోగి పర్వదిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య, సంఘ ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు, ప్రచార కార్యదర్శి నారగోని కృష్ణ గౌడ్ సభ్యులు బద్ద వసంత,సబ్ ట్రెజరీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో దేప సురేఖ భాస్కర్ రెడ్డి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లిదేప సురేఖ భాస్కర్ రెడ్డి లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి లిసంక్రాంతి శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా దేప సురేఖ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. కాలనీలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంక్రాంతిని 'కోతల పండుగ' అని కూడా పిలుస్తారు. చేతికి వచ్చిన పంటను చూసి మురిసిపోతూ, ఆ ఆనందాన్ని ప్రకృతితో పంచుకుంటారు. రైతులు తమ శ్రమ ఫలించినందుకు కృతజ్ఞతగా సూర్యభగవానుడికి నైవేద్యాలు సమర్పిస్తారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూలతో అలంకరిస్తారు. ఇది లక్ష్మీ దేవికి ఆహ్వానం పలుకుతుందని నమ్మకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ ప్రెసిడెంట్, చంద్రశేఖర్ , టి ఎన్ జి ఓ ఎస్ ప్రెసిడెంట్ చిలక నరసింహారెడ్డి, తోట శ్రీనివాస్, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఐతరాజు అంజయ్య, ప్రెసిడెంట్ సెక్రటరీలు, వంశీ, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, రామారావు ,సంజీవరెడ్డి, గట్ల రవీంద్ర,మధు, తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగా స్వామి గౌడ్, రామకృష్ణ గౌడ్, సైదులు, మరియు తదితరులు పాల్గొన్నారు...

# రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



రజకులకు సామాజిక భద్రత కల్పించాలి. ఫైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం, మున్సిపల్ రజక వృత్తి దారుల సంఘం 2026 క్యాలెండర్ చౌటుప్పల్ బస్టాండ్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు భాతరాజు యాదగిరి అధ్యక్షతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు నిండిన కూడా రజకులు సామాజిక,ఆర్థిక, రాజకీయంగా తీవ్రంగా అత్యంత వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రజకుల హక్కులు సాధనలో రజక వృత్తిదారుల సంఘం ముందుండి పోరాడుతుందని ఆ సంఘం క్యాలెండర్ ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలు ఈ సందర్భంగా ఆవిష్కరణ జరిగాయని. గత సంవత్సరంలో మేము నిర్వహించిన కార్యక్రమాలు పోరాటాల మూలంగా కొన్ని హక్కులు సాధించబడ్డాయని మరికొన్నిటిని ప్రభుత్వాలు వెంటనే మా సమస్యలు పరిష్కారం చేసి 50 ఏండ్లు నిండిన రజక వృత్తి దారులందరికీ వృద్ధాప్య పెన్షన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి పది లక్షల వరకు రుణాలు అందించాలని, ప్రత్యేక రక్షణ చట్టం చౌటుప్పల్ మున్సిపాలిటీలో కమిటీ హాల్ స్థలం కేటాయించి భవనానికి నిధులు కేటాయించాలని కోరారు. చౌటుప్పల్ మెద్రన్ లాండ్రీ యూనిట్సని పనులు వెంటనే చేపట్టి వృత్తిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం అధ్యక్షులు బాతరాజు యాదగిరి, మున్సిపల్ అధ్యక్షులు కానుగు బాలరాజు, గౌరవ అధ్యక్షులు కేతరాజు అచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి సామాకూర యాదయ్య,మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు బాతరాజు దశరథ,మలిగే బాలకృష్ణ,మండల ఉపాధ్యక్షులు మలిగే నరసింహ, కానుగు శివకుమార్, ముదిగొండ వెంకటేష్ పెడకంటి లింగస్వామి కొలుకులపల్లి సాలయ్య ,బొల్లారం లక్ష్మీనారాయణ ,బాతరాజు యాదయ్య ,కేతరాజు శేఖర్ సింగల్ విండో డైరెక్టర్ బాతరాజు సాయిలు, ఎస్ లింగటం ఉపసర్పంచి, బాతరాజు ధనంజయ్, మలిగే కృష్ణ, మలిగే చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మండల రజక సోదరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14 జనవరి2026

# మానవత్వం చాటుకున్న మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈదమ్మ గుడి దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు వాహనం ఢీకొట్టడంతో గాయ పడిన అవుకు కడుపు దగ్గర బలమైన గాయం తాకడం జరిగింది.మరియు ఆవు దూడ లేయలేని పరిస్థితిలో ఉన్నందున, మానవత్వం చాటుకున్న పులిపాటి వెంకటేష్ వెంటనే వెటర్ని డాక్టర్ ను పిలిపించి ఆవు దూడకు ట్రీట్మెంట్ చేయించి ఆవుకు కావలసిన మెడిసిన్ మరియు విటమిన్స్ ఫుడ్ ఆయన కల్పించారు.



# జోగులాంబ గద్వాల జిల్లాప్రజల కు సంక్రాంతి శుభాకాంక్షలు

– జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు మల్లక్క గారి రామకృష్ణ

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామానికి చెందిన జిల్లా సంఘం సభ్యుడు మలక్క గారి రామకృష్ణ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేస్తూ.. జిల్లాలో ఉండే ప్రజలందరకు సుఖసంతోషాలతో ఈ పండగ సంస్కృతి సంప్రదాయాలతో.. జరుపుకో వాలని అలాగే ఈ సంవత్సరం రైతులకు పంటలు బాగా పండాలని, నిరుద్యోగ యువతకు, మరియు ఉద్యోగ స్తులకు ఇతర సంఘాలకు మంచిగా జరగా లని కోరుకుంటూ.. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రత్యేక శుభాకాం క్షలు తెలిపారు.



# నాలల విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 13 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎస్ఎన్ డి పి ఫేజ్--2లో భాగంగా రూ.79 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన నాలల విస్తరణ పనులు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ తెలిపారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు రూ.18 కోట్ల 92 లక్షలతో నిర్మిస్తున్న =జజ బాక్స్ డ్రైన్, నాల విస్తరణ పనులను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో, యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వర్షాకాలానికి ముందే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.






# గోపన్‌పల్లి తండాలో రోడ్డు భద్రతపై పోలీసులు అవగాహన కార్యక్రమం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 13 (ప్రజాగొంతుక) : జాతీయ రోడ్డు భద్రతా మాసం--2026 సందర్భంగా గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో "ూతీతీఱజవ ూశ్రీఱజవ--2026" అవగాహన కార్యక్రమాన్ని గోపన్‌పల్లి తండాలో నిర్వహించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపరాదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధాపూర్ ట్రాఫిక్ ఏసిపి.చంద్రశేఖర్ రెడ్డి, పల్లపు సురేందర్ లు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, యువత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సురేఖ, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ బాలరాజు, పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు చేశారు.



# విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 13 (ప్రజాగొంతుక) : వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్‌లోని బాపునగర్, గోపినగర్, ప్రశాంతినగర్‌లలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, విద్యుత్ బిల్లులపై ఆదా అయ్యే మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షల వినతి పత్రాన్ని స్థానికులకు అందజేశారు. లో–ఓల్టేజ్, లూజ్ వైర్లు, అదనపు బిల్లులు వంటి సమస్యలను పరిష్కరించడం, ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు చేపడతామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న చైతన్య ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజా గొంతుక జనవరి 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలం జగన్నాధపురం పంచాయతీలో రేగులకుంట గ్రామంలోనీ జరిగిన సున్నం ప్రసాద్ జ్యోతి దంపతుల కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించిన చైతన్య ప్రెస్ క్లబ్ సభ్యులు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్ రావు వైస్ ప్రెసిడెంట్ ఈసం విజయ్ కోశాధికారి గంటా వేంకటేశ్వర్లు తన్నీరు పవన్ కుమార్ సూర్యనారాయణ మరియు కారం వెంకటేష్ తుతరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల సమస్యలపై అమరణ దీక్షలో పాల్గొన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలం,పుట్టపాక గ్రామంలోచేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి చేనేత రుణాలు మాఫి కై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న చేనేత కార్మికులను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులురాలు పాల్వాయి స్రవంతితో పాటు కలిసి, పరామర్శించి,మద్దతుగా దీక్ష లో పాల్గొన్న భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొదలకుంట తాండాప్రజలకు, మల్లంపేట గ్రామ ప్రజలకు పాపన్నపేటమండలప్రజలకు

సంక్రాతి శుభాకాంక్షలు
పత్ లోత్ గోపాల్ మొదల కుంట తాండ



# గట్టు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ గౌడ్ కు

– తుమ్మలచెరువు గ్రామ బి.కే.ఎం ఆర్.యూత్ శుభాకాంక్షల జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తుమ్మలచెరువు గ్రామా బి కే యం ఆర్ యూత్ ఆధ్వర్యం లో గట్టు మండల నూతన ఎస్సై గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రక్షకభట నిలయం సమాజానికి కీలక పాత్ర పోషిస్తుందని.. పోలీస్ సేవలు అభినందనీయమని యూత్ అన్నారు. మరియు మా మండలంలో న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని యువకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బి కే యం ఆర్ యూత్ లీడర్ ఉమర్ గుల్, నాయకులు బోయ శివరాజ్ కుమార్,మెకానిక్ ఆంజనేయులు, కురువరాము,రామదాసు,ఎర్రన్న,చిన్న వడ్డే రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలి.

ఫెన్సింగ్ క్రీడాకారుడు కొడుదుటి పార్థసారథికి ఘనంగా సన్మానం.. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఆల్ ఇండియా ఓపెన్ టు రూరల్ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా క్రీడాకారుడు కొడుదుటి పార్థసారథికి ఘనంగా సన్మానం చేశారు.పెన్సింగ్ క్రీడాలో తెలంగాణ తరపున భారతదేశంలోని 20 రాష్ట్రాలలో 20 నేషనల్స్ ఆడిన సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.రాబోయే కాలంలో భారతదేశం తరపున అంతర్జాతీయ క్రీడల్లో రాణించి ఉన్న వరకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మనసారా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వర్వాల అంజిలయ్య,ఉపసర్పంచ్ విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, హరికృష్ణ,వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ ముఖ్య వ్యక్తులు సంతోష్, మురళి,వినోద్ కుమార్,కుమ్మరి స్వామి,కేశవులు,రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్,( జనవరి 13)సూర్యాపేట: శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మంగళ వారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా స్థాపించిన శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సమాజంలోని అట్టడుగు పేద వర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సూర్యాపేటలోని పలు దేవాలయాలలో వేంచేసియున్న దేవతామూర్తులతో రూపొందించిన క్యాలెండర్ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో శ్రీ వాసవి సేవా సమితి ద్వారా బతుకమ్మ పాటల పుస్తకం తో పాటు, భక్తి మాల పుస్తకము రూపొందించినట్లు తెలిపారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవ లో ఆసక్తి గల వారు సభ్యులుగా చేరవచ్చు అన్నారు. 9 సంవత్సరముల క్రితం పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్(టిటిడి) తప్పి అనిల్ కుమార్ వీరవేల్లి విజయ్ శంకర్, మహంకాళి ప్రణీత్, వాసా చంద్రశేఖర్ కమిటీ సభ్యులు పోలా లక్ష్మీనారాయణ,కోట శివ,చల్లా శశిధర్,కొండ అనిల్, బిక్కుమల్ల సంతోష్,మిర్యాల పవన్, బెలిదే అంజయ్య,గుడిపాటి రమేష్,గోళ్ళ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు..

# ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన.



మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్. ప్రజా గొంతుక (జనవరి 13)కాల్వ శ్రీరాంపూర్ : నేపాల్ లో నిర్వహించే ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సన్మానం ఆర్థిక సహాయం. కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న, వెల్తూరి నిహారిక, ఓదెల మండలం గంగాధర మైనార్టీ కాలేజీలో 8వ తరగతి చదువుతున్న లగిశెట్టి శరణ్య, ఓదెల మండలం జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఎంబాడి చందన లు నేపాల్ లో మే నెలలో జరిగే కరాటే స్పారిన్, కటాన్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి విద్యార్థులను శాలువా తో సన్మానించారు. అలాగే వారి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు,యువత కరాటే పోటీలో రాణించాలని సూచించారు. ఆత్మరక్షణకు ఎంతో కారాటే దోహదపడుతుందని తెలిపారు. అనంతరం సోమవారం హైదరాబాదులో వివేకానంద జన్మదిన సందర్భంగా వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ను పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సర్పంచులు బంగారి రమేష్, పోశాల శైలజ- సదానందం గౌడ్, కొత్తూరి లక్ష్మి-మొండయ్య, మాజీ ఎంపీటీసీ పోట్యాల మొండయ్య, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచంద్రం, కరాటే మాస్టర్లు ఆశాడపు రాజయ్య, ఆశాడపు సారయ్య, రమేష్ నాయకులు పుప్పాల రవి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు తో వైద్యసేవలు అందించిన.



-ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ 5వ రోజు కొనసాగిన.-ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతి వానపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరంలోభాగంగాయూనిట్-1నేతువానిపల్లి మరియు యూనిట్-2 నేతువానిపల్లి తండాలలో వాలంటీర్లు విభిన్న రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా మొదట ఆయా గ్రామాలలో ర్యాలీ ద్వారా ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ,ఓటు హక్కు వినియోగం,సీసనల్ వ్యాధి పైన,పరిసరాలను పరిశుభ్రంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.తదుపరి ఈ రోజు స్థానిక మల్దకల్ పిఎచ్సీ డాక్టర్,మెడికల్ సిబ్బంది సహకారంతో రెండు గ్రామాల ప్రజలకు సీజనల్ వ్యాధులపైన పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చి వ్యాధుల భారిన పడకుండా ఉండాలని మెడికల్ క్యాంపు నిర్వహించారు.అనంతరం నేతువానిపల్లి, నేతువానిపల్లి తండాలలో ప్రధాన రహదారుల గుండా ఉన్న కంప చెట్లను ,మురికి కాలువలు శుభ్రంగా చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో సర్వే ద్వారా నిరక్ష్యరాశ్యత ఎక్కువగా ఉంది అని గ్రహించిన వాలంటీర్ లు ఈరోజు కూడా కనీసం ఇద్దరికి సంతకం నేర్పించాలి అని గ్రహించి ప్రాక్టీస్ చేయించడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ ,మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్?1 రామాంజనేయులు గౌడ్ ,యూనిట్-2 భాగ్యలక్ష్మి మెడికల్ సిబ్బంది డాక్టర్ రూపశ్రీ హెల్త్ అసిస్టెంట్ జయరాం మరియు ఆశా వర్కర్స్ ,వాలంటీర్లు గ్రామ యువత పాల్గొనడం జరిగింది



# క్రీడాకారుడికి నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ ప్రోత్సాహం..

11వేల నగదు అందజేత...ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 13)సూర్యాపేట:ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్నల్ యూనివర్సిటీ ,ఎస్ పి అర్ టీ యూ,యూనివర్సిటీ నుండి క్రికెట్ కు ఎంపికైన మునగాల గ్రామానికి చెందిన జక్కుల వినోద్ తండ్రి గురుమూర్తి ని స్థానిక సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ సన్మానించారు . అనంతరం నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వినోద్ మాట్లాడుతూ నన్ను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం చేసిన శ్రీరామ్ ఫౌండేషన్,మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఐద్వా, డి వై ఎఫ్ ఐ ల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 13 ఉన్నతమైన చదువుల కై అమెరికా కు వెళ్లి ఇటీవల అమెరికా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాల్య స్నేహితురాళు మండల కేంద్రానికి చెందిన పుల్లఖండం మేఘనరాణి, ముల్కనూర్ కు చెందిన కడియాల భావన ల జ్ఞాపకర్థంగా సంక్రాశితి పండుగ ను పురస్కరించుకొని ఈ నెల 15వ తేదీన గురువారం ఉదయం 10:00 గంటలకు స్థానిక బస్సు స్టేషన్ ప్రాంగణంలో ఐద్వా, మండల కమిటీ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా మండల కార్యదర్శి మల్లెల నాగమణి,డి వై ఎఫ్ ఐ మండల కార్యదర్శి వంగూరి.కొండయ్య లు తెలిపారు.స్థానిక మంగపతి రావు భవనంలో చింత మౌనిక అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆయా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఎన్నో ఓడిదుడుకులతో క్షణం తీరిక లేక ఉద్యోగలు, ఉపాధి పనులు, ఇంటి పనులతో సతమతం అవుతున్న మహిళ లలో దాగి ఉన్న సృజనత్మాకత లను వెలికి తీసేందుకు ఈ పోటీ లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ పోటిల లో గెలుపొందిన విజేత లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న వారికీ కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు ప్రకటించారు.ఆసక్తి గల మహిళా లు, యువతులు సెల్:96426 85024,88972 70062, 9866941913,9949904507 లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వ కోశాధికారి తాళ్లపల్లి రమా,మండల నాయకులు బాడిశ లక్ష్మి, కందునూరి సుజాత, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో “అరైవ్ అలైవ్ క్యాంపెయిన్




శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 13 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ ను బుధవారం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించారు. ఈ క్యాంపెయిన్ జనవరి 13 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. మాదాపూర్ లోని మైండ్‌స్పేస్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. మీరు సురక్షితంగా ఇంటికి చేరితే మీ కుటుంబం సంతోషంగా ఉంటుందని, అదే “అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశమని గుర్తు చేశారు. ఎక్కువగా మానవ తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ను ధరించడం, వేగ పరిమితులను పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

# సీఎం సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 13 (ప్రజాగొంతుక) : హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీకి చెందిన యలమంచిలి మందాకిని దేవికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ--ూాజ) ద్వారా మంజూరైన రూ 5,00,000/- ఆర్థిక సహాయ పత్రాన్ని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తంలా నిలుస్తోందని, ప్రజాక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి నేనీ చంద్రకాంత్ రావు, శర్మ , తదితర నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14
జనవరి2026



## రోడ్డుభద్రతానియమాలుపాటించాలి

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 13 రోడ్డు భద్రత నియమాల పై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని గార్ల ఎస్ఐ సాయికుమార్ అన్నారు గార్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ బానోతు పార్వతి హతి రామ్ నాయక్ అధ్యక్షతన వార్డు మెంబర్లకు పంచాయతీ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.రహదారుల భద్రత అనేది ఒకరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితులకు లోబడి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### సంక్రాంతి సంబరాలు భాగంగా చెన్నారం గ్రామంలో

## క్రికెట్ టోర్నమెంట్నిర్వహించినగ్రామ సర్పంచ్సిందంలలితలక్ష్మీనారాయణ

ప్రజా గొంతుక వర్ధన్నపేట చెన్నారం చెన్నారం గ్రామంలో యువత క్రీడల్లో పాల్గొని వారి మధ్య ఐక్యమత్యం పెంపొందించడానికి సంక్రాంతి సంబరాలు భాగంగా నిర్వహిస్తున్న ఈ చిన్నారం గ్రామ క్రికెట్ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని చెన్నారం గ్రామ సర్పంచ్ సిద్ధం లలితా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇటువంటి క్రీడలు ఎన్నో జరుపుకోవాలని క్రీడా స్ఫూర్తిని తెలియజేయాలని అన్నారు మరియు ఈ టోర్నమెంట్లో పాల్గొన్న ఈ టోర్నమెంట్ లో వ్యక్తులు చెన్నారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు కాషా గూడెం సర్పంచ్ పటాన్ రజాక్ దీన్ని మేనేజ్మెంట్ చేస్తున్న బర్ల సహదేవ్ జనగం నాగేంద్రబాబు ఓరుగంటి రత్నాకర్ మదూరి శివ కత్తి సాయి కృష్ణ పాలకుర్తి రాకేష్ పాలకుర్తి రాము జనగం చిన్న యాకయ్య జనగం పెద్ద యాకయ్య మంద పైడి మొదలైన వ్యక్తులు పాల్గొనడం జరిగింది



## నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ , వార్డ్ సభ్యులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ సర్పంచ్ గా కాకి శ్రీలతసుందర్ ఉపసర్పంచ్ గా బోయ సదానందం,వార్డ్ సభ్యులు గా సప్పిడి లింగారెడ్డి ,సప్పిడి ప్రభాకర్ రెడ్డి,మాదగోని పరమేశ్వరిశంకర్,బోయ హరితకిరణ్ గుండెపురం ప్రతిభనరేష్, బండ శేఖర్,అంతటి సౌజన్య ప్రవీణ్ కుమార్ గాదుదుల శ్వేతాప్రవీణ్ రత్నం శ్రీకాంత్ బొమ్మగాని రాజశేఖర్ అవనగంటి వెంకటేష్ ఎన్నికైన సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో అందరికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చింతల శ్రీకాంత్ ,మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది గుడ్డేటి పాపయ్య, మలిగె వేణు, బోడిగే లక్ష్మిపతి బోయ వెంకటేష్,మీసాల లింగయ్య,బోయ శంకరయ్య,రొడ్డ సుక్కణమ్మ,బోయ అండాలు ,రొడ్డ జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## ఇవల్వి ఫౌండేషన్ సహకారంతో

### పాఠశాల వంటగది నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గ్రామ ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ ఇవల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సోమవారం వంటగది నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 24 గంటల్లోనే ఉదయమే పాఠశాల వంటగది నిర్మాణ పనులను తన సొంత నిధులతో ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ, ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ ఒక్క రోజులోనే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్, ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాసు,అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి,వార్డు సభ్యులు నక్క జయసుధ, పాలమాకుల పుష్ప,ఆడెపు గణేష్, భీమిడి రజిత సందీప్, బోనంపాటి స్వాతి బాలరాజు, నాయకులు బోదాసు నరేష్, కోర్పూర్ లింగయ్య, బోదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు సువర్ణావకాశం: రాష్ట్ర స్థాయికి ఎదిగే ఛాన్స్..!

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం నేలకొండపల్లి మండల కేంద్రం గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 17.1.2026 తో ముగియనుందని ఆయన తెలిపారు. కావున ష్ట్రజూం://య్స్ట్ర్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఱఅ/ఏఏఏబజూ/ంఱఅస్త్రఅబజూ ద్వారా క్రీడా కారులు ఆన్లైన్ చేసుకోవాలరు.



## గృహజ్యోతి పథకం పత్రాల పంపిణీ కార్యక్రమం.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జనవరి 13: మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని దంతాన్ పల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం పత్రాలను గ్రామ సర్పంచి గజేంద్రుల మమతా నరసింహులు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పేద మధ్య తరగతి కుటుంబాలకు విద్యుత్ చార్జీర భారం తగ్గిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మరియు గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను ప్రభుత్వం పేద ప్రజలకు, అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భోగి పండుగ సంబరాలు





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:13 హాలియా ఆర్యవైశ్య యువజన సంఘం మరియు హాలియా వాసవి క్లబ్ గ్రేటర్ వనిత క్లబ్ హాలియా ఆధ్వర్యంలో భోగి పండగ సంబరాలుసంక్రాంతి సంబరాలు ఈరోజు హాలియా వైభవ్ బ్యాంకుటు హాల్ లో భోగి పళ్ళు పతంగులు సంబరాలు జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమం కి చిన్నారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు బచ్చు సతీష్ నల్గొండ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొండూరు శోభన్ బాబు వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గందే మహేష్ జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు కొత్త మాస్ శ్రీనివాస్ వాసవి క్లబ్ అధ్యక్షులు కేస శేఖర్ సముద్రాల అరవింద్ కొత్తూరు రామయ్య = ం కుక్క డపి ఝాన్సీ లక్ష్మి హాలియా వనిత క్లబ్ అధ్యక్షురాలు నిర్మల దేవి చార్టర్ ప్రెసిడెంట్ గార్లపాటి శోభ మారం అనిత వీరమల్ల కళావతి గార్లపాటి ధనమ్మ బచ్చు అశ్విని గట్టు శాంతమ్మ సముద్రాల త్రివేణి బచ్చు రత్నమాల ఆర్యవైశ్య సంఘ నాయకులు వాసవి క్లబ్ సభ్యులు వనిత క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





మంత్రి పొంగులేటి15 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి5 కోట్ల సెంట్రల్ లైటింగ్ ప్రారంభంప్రజా గొంతుక జనవరి 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి అశ్వారావుపేట నియోజకవర్గంలో అశ్వరావుపేట దమ్మపేట మండల కేంద్రాలలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి టీపీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో రూ 15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.నూతన మున్సిపాలిటీ భవనం మార్కెట్ భవనాల సముదాయం పబ్లిక్ టాయిలెట్లు సీసీ రోడ్లు సీసీ డ్రైనేజీలు దొంతికుంట చెరువు సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు.అనంతరం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఘనంగా సన్మానించారు.అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న రంగవల్లి పోటీలను ప్రారంభించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు.దమ్మపేట మండలం మందలపల్లి నుంచి దమ్మపేట వరకు రూ 5 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన గొల్లపల్లి ఎస్సై

జగిత్యాల జిల్లా జనవరి 13 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వ కోడూరు గ్రామంలో సజీవంగా చేరుకోండి రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు , జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ సూచనలతో, ధర్మపురి సిఐ ఏ. రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం చిల్వ కోడూరు గ్రామంలో ఈరోజు నుండి 10 రోజుల పాటు నిర్వహించనున్న రోడ్డు భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ, తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాల్సిన సూచిస్తూ, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో చిల్వ కోడూర్, గోవిందపల్లి, దట్నూర్, చందోలి గ్రామాల సర్పంచులు, చిల్వ కోడూర్ గ్రామ ప్రజలు సుమారు 60 మంది మరియు గొల్లపల్లి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాచమల్ల జగన్ మోహన్‌కు కీలక బాధ్యత



రంగారెడ్డి జిల్లా ఎస్సీ--ఎస్టీ విభాగం చైర్మన్‌గా నియామకం కాంగ్రెస్‌లో దళిత నేతకు ప్రాధాన్యత --అట్రాసిటీ విభాగం బాధ్యతల అప్పగింతదళిత హక్కుల పరిరక్షణకు అంకితభావం చూపిన నేతకు గుర్తింపుఉమ్మడి రంగారెడ్డిలో కాంగ్రెస్ ఎస్సీ ఏస్టీ విభాగానికి నూతన చైర్మన్‌శంషాబాద్., ప్రజా గొంతుక ప్రతినిధి: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్‌గా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియమితులైన తరువాత, జనవరి నాలుగున ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ విభాగం చైర్మన్‌గా రాచమల్ల జగన్ మోహన్‌ను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఈ మేరకు నియామక పత్రాన్ని రాచమల్ల జగన్ మోహన్‌కు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణలో, బాధితులకు న్యాయం అందించడంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు దళితరత్న దబ్బెట రమేష్ తెలిపారు.గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో జగన్ మోహన్ చూపుతున్న చురుకుదనం, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావమే పార్టీ నాయకత్వాన్ని ఆకర్షించిందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులపై గట్టిగా స్పందిస్తూ బాధితులకు న్యాయం అందేలా జగన్ మోహన్ ముందుండి పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.బాధితులకు న్యాయం అందిస్తాను -- రాచమల్ల జగన్ మోహన్ఈ సందర్భంగా రాచమల్ల జగన్ మోహన్ మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు, అట్రాసిటీల నిరోధానికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి బాధితులకు న్యాయం అందేలా నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు.ఈ నియామకానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, ఎస్సీ విభాగం సమన్వయకర్త రాజేంద్ర పాల్ గౌతమ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ తదితరుల ఆశీస్సులు ఉన్నాయని దళితరత్న దబ్బెట రమేష్ తెలిపారు.నూతన బాధ్యతలు చేపట్టిన రాచమల్ల జగన్ మోహన్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో కత్తులతో బెదిరిస్తూ దోపిడీలు చేస్తున్న ఇద్దరు కరడు కట్టిన నేరస్థులు అరెస్ట్...




నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: జనవరి:13 సుమారు రూ.5 లక్షల విలువైన సొత్తు,రెండు ద్విచక్ర వాహనాలు, రెండు తులాల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ సీజ్‌కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో మహిళపై కత్తితో దాడి కేసు ఛేదింపుప్రధాన నిందితుడు గునిగంటి మహేష్ పాత నేరస్థుడిగా గుర్తింపుసహ నిందితుడు పాత్లవత్ వినయ్ అరెస్ట్దొంగిలించిన బంగారం అమ్మేందుకు వెళ్తుండగా కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద పట్టివేతజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాలతో సి సి ఎస్ బృందం సాంకేతిక విచారణమీడియాకు వివరాలు తెలిపిన అడిషనల్ ఎస్పీ జి రమేష్ఇట్టి దొంగతనం కేసును సమర్ధవంతంగా ఛేదించిన డి.యస్.పి శివరాం రెడ్డి నల్గొండ, సి.ఐ శాలిగౌరారం కొండల్ రెడ్డి, సిసిఎస్ సిఐ చంద్ర శేకర్ రెడ్డి, జితేందర్ రెడ్డి మరియు యస్.ఐ కేతేపల్లి సతీష్ మరియు సిబ్బందిని సీసీఎస్ ఎస్.ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విష్ణ వర్ధన్ గిరి, వహిద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్, కానిస్టేబుల్ విజయ్ కుమార్ లను అడిషనల్ యస్.పి నల్లగొండ అభినందించినారు.

# నాడే కాదు,ప్రతి తరానికి వివేకానంద దారిదీపంలా నిలుస్తారు



ఆదర్శ యూత్ అధ్యక్షుడు పొట్టబత్తిని యాదగిరి ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్)నాడే కాదు,ప్రతి తరానికి వివేకానంద దారిదీపంలా నిలుస్తారని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు పొట్టబత్తిని యాదగిరి అన్నారు.మండల పరిధి ఎల్లంబావి గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి యూత్ అధ్యక్షులు పొట్టబత్తిని యాదగిరి, గ్రామసర్పంచ్ గంజి వనజ-కృష్ణ లు పాల్గొని విగ్రహన్ని ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పొట్టబత్తిని యాదగిరి మాట్లాడుతు..తమ ప్రభోదాత్మకత ప్రసంగాలతో భారత్ కే కాకుండా ప్రపంచానికి ఆత్మబంధువుగా నిలిచారు స్వామి వివేకానంద.ప్రధానంగా, యువతను మేల్కొల్పి, వారిని కార్యోన్ముఖుల్ని చేయడానికి ఆయన ఎంతగానో ప్రయత్నించారని తెలిపారు. ఆత్మవిశ్వాసం అంటే ఎంతటి కార్యాన్నైనా, సాధించవచ్చని పిరికితనం మనిషిని నిర్వీర్యం చేస్తే, ఆత్మవిశ్వాసం విజయ తీరాల వైపు నడిపిస్తుందని ఆయన సూచించినట్లు తెలిపారు.లక్ష్య సాధనలో అవరోధాలు ఎన్నో ఎదురవుతాయని ఆయన నిస్పృహ చెందకుండా అనుకున్న గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులతో పాటు,వ్యక్తిగత విజయాన్ని సమాజ అభివృద్ధిని ఆశించే ప్రతి ఒక్కరు వివేకానంద సూక్తులను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు గుర్రం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జెల్ల శోభన్, సంస్కృతిక కార్యదర్శి ఇమ్మడి ఈశ్వర్, కోశాధికారి ఏలే మురళి, క్రీడల కార్యదర్శి వనం రాఘవేందర్,కార్యవర్గ సభ్యులు దీకొండ శ్రీనివాస్, దీకొండ కాంతయ్య, తాటి జానకిరాములు, బత్తుల హరీష్, పున్న సురేష్, ఎల్లంబావి, కొయ్యలగూడెం గ్రామపంచాయతి పాలకవర్గం,మాజీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక చేర్యాల: మండల కేంద్రానికి చెందిన భీమ్రావు సొసైటీ సభ్యులు నీరటి తిరుపతి ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో భీమ్రావు సొసైటీ లోనీ సభ్యులు వారి స్నేహితుని కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకొని అతని కూతురు నీరటి అక్షర పేరిట 50 వేల రూపాయలు పిక్సుడ్ డిపాజిట్ చేసి మంగళవారం రోజు వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమ్రావు సొసైటీ ఆర్థిక కార్యదర్శి గుస్క గోవర్ధన్, సభ్యులు బుట్టి సత్యనారాయణ, గుస్కలక్ష్మణ్ ప్రసాద్, కోడిపల్లి పవన్ కుమార్,గుస్క గంగాధర్, గుస్క శశిధర్,శ్రీరాం మల్లయ్య, శ్రీరామ్ కనకయ్య, కల్లాటి యాదయ్య, కొడిపల్లి ప్రశాంత్ కుమార్, కాటం శ్రీనివాస్, జనార్ధన్, గుస్క వెంకటేష్,శ్రీరాం వెంకటేష్,గునిగంటి కుమార్,కాటం శ్రీహరి,పృథ్వీరాజ్, కేశవులు, చంద శ్రీకాంత్, కాటం విష్ణు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




# గోపన్‌పల్లి తండాలో రోడ్డు భద్రతపై పోలీసులు అవగాహన కార్యక్రమం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 13 (ప్రజాగొంతుక) : జాతీయ రోడ్డు భద్రతా మాసం--2026 సందర్భంగా గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో "ూతీతీఅజవ ాశ్రీఅజవ--2026" అవగాహన కార్యక్రమాన్ని గోపన్‌పల్లి తండాలో నిర్వహించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపరాదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధాపూర్ ట్రాఫిక్ ఏసిపి.చంద్రశేఖర్ రెడ్డి, పల్లపు సురేందర్ లు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, యువత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సురేఖ, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ బాలరాజు, పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు చేశారు.

# జనగామ జిల్లా రద్దు అనడం ఎమ్మెల్యేకు తగదు.



ప్రజా గొంతుక చేర్యాల: జనగామ జిల్లాను ప్రభుత్వం రద్దు చేస్తుందని తప్పుడు ప్రకటనలు చేయడం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి తగదని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పల్లా రాజేశ్వర్ రెడ్డి 8 సంవత్సరాలు అధికార పార్టీలో ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి ఏలాంటి సహకారం అందించకపోగా ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదన లేనప్పటికీ జనగామ జిల్లా మారుతుందని ఎమ్మెల్యే పల్లా చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానమని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జనగామ జిల్లా పోయే ప్రసక్తి లేదని, గత ప్రభుత్వం జనగామ జిల్లాను ఇచ్చే విషయంలో ముందుకు రానందున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి, సిపిఐ, సిపిఎం నాయకులు కలిసి ఉద్యమం చేస్తే ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాపై రెండు కేసులు, నాతోపాటు దాదాపు 43 మంది ఉద్యమ నాయకులపై అనేక కేసులు పెట్టి జైలు పాలు చేశారని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా పల్లా దగ్గరికి మేమంతా వెళ్లి జనగామ జిల్లా విషయం కేసిఆర్ తో మాట్లాడి జిల్లాను ప్రకటించే విధంగా చూడాలని కోరితే ఎగతాళిగా మాట్లాడి జనగామ జిల్లా ఏలా వస్తుంది, జిల్లా అవసరం ఏముంది, ఇది సాధ్యం కాని విషయం అని మమ్మల్ని అవమానపరచి పంపారు. మా ఉద్యమ ఉదృతికి తట్టుకోలేక జనగామ జిల్లాగా ఇచ్చారు. అధికార పార్టీలో ఉండి అవసరమైనప్పుడు జిల్లా కొరకు సహకరించని ఎంఎల్ఏ పల్లా నేడు జిల్లా విషయంలో ప్రజలను దృష్టి మళ్లించి రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో ఓట్లు దండుకోవాలని దురుద్దేశంతో మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. ఎంఎల్ఏ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని, జనగామ జిల్లా ఏర్పాటు ఉద్యమంలో పాల్గొనలేదని, జనగామ జిల్లా ప్రజలు శాంతిగా ఉంటే కళ్ళు మండి అల్లకల్లోలం సృష్టించడం కొరకు అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారు. స్థానిక కాంగ్రెస్, ఇతర పార్టీల ఉద్యమంతో సాధించిన జనగాం జిల్లాను ఎట్టి పరిస్థితుల్లో మార్చడం జరగదు ప్రజలు నిశ్చింతగా ఉండాలని కోరుతున్నానని, జనగామ జిల్లా ప్రజలకు జనగామ జిల్లాగానే ఉంటుందని, ముఖ్యమంత్రి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాజకీయ లబ్ధి కొరకు తప్పుడు ప్రచారాన్ని ఎమ్మెల్యే మనుకోవాలని హితవుపలికారు.



# మండల అభివృద్ధి కొరకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది అభివృద్ధి మా లక్ష్యం

అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్, జనవరి /14 అశ్వాపురం మండలం లో గల వివిధ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రతిపాదనలు పంపడం జరిగింది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతిపాదనలు పంపిన వాటిలో ముఖ్యంగాఅశ్వాపురం నుండి మొండికుంట వయా గొందిగూడెం వరకు రోడ్డు విస్తరణపనులు, చింతిర్యాల క్రాస్ రోడ్డు నుండి కందుల పుల్లయ్య ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ పనులు మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు ప్రతిపాదనలు పంపించినందుకు అశ్వాపురం మండల ప్రజల తరపున ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలిపారు



# ఉచిత విద్యుత్ పథకం నియామక పత్రాలు అందజేత.

శివంపేట ప్రజా గొంతక న్యూస్, జనవరి 13:మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని,గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం సందర్భంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీల సందర్భంగా మంగళవారం రోజున బిక్య తండా గ్రామపంచాయతీ పరిధిలో గృహ జ్యోతి లబ్ధిదారులకు 200 ఉచిత విద్యుత్ పథకం అమలు చేయడం జరిగింది.లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్లను పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్ మరియు బిక్య తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ నేనవత్ విజయ్ నాయక్,ఉపసర్పంచ్ దేవరాజ్,మరియు వార్డ్ మెంబర్ మూడ్ శ్రీనివాస్,మునావత్ రమేష్ కోలా రాధా, మరియు విద్యుత్ శాఖ అధికారి సాయి కుమార్,తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14 జనవరి2026

# రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం.





శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 13:మెదక్ జిల్లా. శివంపేట మండలం,చండి గ్రామంలో స్థానిక ఎస్సై రోడ్డు సేఫ్టీ గురుంచి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తదుపరి సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్, కబడ్డీ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభం చెయ్యడం చెయ్యడం జరిగింది. యువత చదువుతోపాటు క్రీడా రంగంలో రాణించాలని నిషా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ నర్సింగ్ సౌజన్య నరేష్, గ్రామపంచాయతీ పాలకమండలి వార్డు సభ్యులు సందిలా శ్రీనివాస్ గౌడ్,సబ్బు,కర్రె వీరేష్,ఉదరి ఆంజనేయులు, నర్సింగ్ ఆంజనేయులు,బంగారి గాని వెన్నెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అబుదాబీ బాప్స్ హిందూ మందిర దర్శనం -- ఆధ్యాత్మిక ఉల్లాసం



కుటుంబ సమేతంగా దేవాలయాన్ని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సర్వమత సమన్వయానికి, భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పవిత్ర క్షేత్రంషాద్‌నగర్, జనవరి 13 (ప్రజా గొంతుక)యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబీలో నిర్మాణమైన బాప్స్ శ్రీ స్వామినారాయణ హిందూ మందిరాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తిభావంతో దర్శించుకున్నారు. ఈ పవిత్ర సందర్భంలో కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, కూడా ఆయనతో పాల్గొనడం విశేషం.దేవాలయ ప్రాంగణంలో నెలకొన్న దివ్యమైన ప్రశాంతత, భక్తి పారవశ్యం మనసును ఆధ్యాత్మికంగా ఉద్వేగపరిచిందని శ్రీ శ్రీవర్ధన్ రెడ్డి భావోద్వేగంతో తెలిపారు. ఒక ముస్లిం దేశంలో ఇంత వైభవోపేతమైన హిందూ దేవాలయం నిర్మించబడటం -- భారతీయ సంస్కృతి యొక్క సర్వమత సమభావం, సహనశీలత, సామరస్య సిద్ధాంతాలకు నిలువెత్తు సాక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ చారిత్రక మందిర నిర్మాణానికి మార్గదర్శనం అందించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన శ్రీ శ్రీవర్ధన్ రెడ్డి, ఈ దేవాలయం భారతీయ శిల్పకళా వైభవానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు.మందిరంలో ప్రతిష్ఠించబడిన శ్రీ రాధా–కృష్ణులు,జగన్నాథ–బలభద్ర–సుభద్రలు, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయులు, అయ్యప్ప స్వామి, శ్రీ స్వామినారాయణ మహారాజ్ మూర్తులు భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసాదిస్తున్నాయని ఆయన కొనియాడారు.ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మం యొక్క గాఢతను, భారతీయ సంస్కృతి మహోన్నతతను ప్రకటించే అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ మందిరం శాశ్వతంగా నిలుస్తుందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,భక్తి శ్రద్ధలతో అభివ్యక్తం చేశారు. ఈ దర్శనం తమ కుటుంబానికి జీవితకాలం మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించిందని ఆయన తెలిపారు.



# ఎన్‌హెచ్‌ఎం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల బకాయి -- 22న కోఠిలో ధర్నా హెచ్చరిక

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు గత నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ, పిల్లల విద్య, ఇళ్ల అద్దెలు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ తమకు కనీస ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జీతాలు చెల్లించని పక్షంలో ఈ నెల 22న హైదరాబాద్ కోఠీలోని ఎన్‌హెచ్‌ఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. దీనికి సంబంధించి అధికారిక నోటీసులను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, ప్రదీప్, మహేందర్, నరేష్, అనిల్, ప్రభాకర్ వైభవ్, అఖిల, సునీత, సుష్మ, సరళ తదితరులు పాల్గొన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆరోగ్య శాఖకు వెన్నెముకలాంటివారని, ప్రభుత్వం వెంటనే స్పందించి నాలుగు నెలల బకాయి జీతాలు విడుదల చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కంటోన్మెంట్ భూముల్లో అక్రమ నిర్మాణాలు -- అమాయకులు బలవుతున్నారు : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 13 (ప్రజాగొంతుక) : కంటోన్మెంట్ అధికారుల నుంచే “భూమి కబ్జా జరిగింది” అంటూ లేఖలు వచ్చినప్పటికి ఇంకా బుకాయింపు రాజకీయాలు చేయడం సరికాదని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. కబ్జా చేయడం కరెక్ట్ కానీ, బయట పెట్టడం తప్పు అన్నట్లుగా కొందరు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కంటోన్మెంట్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారు. ఇవాళ కాకపోతే రేపైనా నిజాలు బయటకు వచ్చినరోజు ప్రజల పరిస్థితి ఏమిటి?.పీఏసీ చైర్మన్ హోదాలో ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్‌కు లేఖ రాసి భూమిని నిర్ధారించి పరిరక్షించాలని కోరామని గాంధీ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ 20.07.2023న లేఖ నం. ూజదీ/ఙదీ/+ూ= ూఎ.చీశీ.533/1662 ద్వారా అక్రమ నిర్మాణాలను తక్షణమే ఆపాలని నోటీసులు జారీ చేసింది. అనుమతి లేకుండా నిర్మాణం జరుగుతోందని, 15 రోజుల్లో తొలగించాలని స్పష్టం చేసింది.అలాగే 02.01.2026న ూజదీ/ఙదీ/+ూ= ూఎ.చీశీ.533/16 ద్వారా ఖూ= కన్స్ట్రక్షన్స్‌కు పనులు నిలిపివేయాలని ఆదేశించింది. జిహెచ్ఎంసీ కి భవన అనుమతి రద్దు చేయాలని కూడా లేఖ రాసింది. మూడు అంతస్తులకంటే ఎక్కువ నిర్మాణానికి కంటోన్మెంట్ అనుమతి తప్పనిసరి.గోపాల్ రావు నగర్, సాయి నగర్ కాలనీల లే అవుట్లు నేను వేసినవి కావని, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తప్పవని పీఏసీ చైర్మన్ గాంధీ హెచ్చరించారు.



# సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాతిక.

ప్రజా గుంతుక (జనవరి 13 )కాల్వ శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ మండలం లోని కునారం గ్రామంలో బీసీ జేఏసీ జిల్లా మహిళా కో--కన్వీనర్ సిరిపురం శారద ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష హాజరై, ముగ్గుల పోటీలు గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్రాంతి అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇంటి ముందర వేసే ముగ్గులు మన కుటుంబ విలువలు, ఆత్మీయతను ప్రతిబింబిస్తాయని తెలిపారు. మహిళల సృజనాత్మకతకు వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసి, మన సంప్రదాయాలను భావితరాలకు అందించడమే బీసీ జేఏసీ ప్రధాన ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, కో--కన్వీనర్ సిరిపురం శారద, కునారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, యువతులు, విద్యార్థులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కుసుమ సముద్రంలో సంక్రాంతి సంబరాలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా శ్రీ చత్రపతి మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ సీజన్ 2 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ పాల్గొని చత్రపతి మహారాజ్ యూత్ సంఘం సభ్యులు సమక్షంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ద్యాగ భగవంతు,మంగలి శ్రీశైలం, యువ నాయకులు ప్రసన్నకుమార్,సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,సంఘ సభ్యులు దేవేందర్,రమేష్,లక్ష్మణ్, విష్ణు,రాములు,శ్రీహరి,గౌతమ్,బాలరాజ్,నరేష్,శ్రీహరి,ఆంజనేయులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన డీసీపీ రామ్ రెడ్డి







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఇరుకుల్ల వీరేశం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతూ, ఆ కుటుంబాలు ఆర్థిక–మానసిక కష్టాల్లో కూరుకుపోతున్నాయని, వాటి నివారణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో ‘అరైవ్ అలైవ్’ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ జి.కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో నష్టపోయిన కుటుంబాలను కలుసుకుని వారి ఆర్థిక స్థితి, బాధలను తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 18 ఏళ్లు నిండినవారే డ్రైవింగ్ లైసెన్స్‌తో వాహనాలు నడపాలని, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, రూరల్ ఎస్ఐ మల్లేష్, గ్రామ సర్పంచులు కాల్వల తిరుపతి, రిబ్కా–సంతోష్, వార్డు సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని

కలసిన జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు సముద్రాల రాంబాబు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 13)సూర్యాపేట: జిల్లా పు రగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా కార్యవర్గ నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్, జిల్లా యువజన అధ్యక్షుడు బుడిగం కిరణ్ కుమార్ లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా పురగిరి క్షత్రియ తరిక సంఘం నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు తన కార్యవర్గం తో అందరిని కలుపుకొని పోతూ సంఘ పటిష్టతకు పాటుపడాలని సూచించారు. పురిగిరి క్షత్రియ పెరిక కులానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్, సహ అధ్యక్షులు యర్రం శెట్టి రామలింగయ్య, సంయుక్త కార్యదర్శి నట్టే కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శి దేవరగట్ల సతీష్, మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, కుల ప్రముఖులు శ్రీరామ్ వెంకట్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, పిన్నెని శోభన్ బాబు, , పిన్నేని సందీప్, బిట్టు వీరయ్య, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కొనకంచి శ్రీను, తొగరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# భీమ్లా తండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 13: మెదక్ జిల్లా. శివంపేట మండలం,భీమ్లా తాండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి కేతావత్ లక్ష్మి దుర్గ్యా నాయక్, ఉప సర్పంచ్ మాలోత్ కస్మ, వార్డు సభ్యులు పాల్గొని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా పేద ప్రజలకు అందిస్తున్నటువంటి ఉచిత విద్యుత్ గృహజ్యోతి నియామక సాంక్షన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మరియు, నాయకులు,తాండవాసులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

కార్యక్రమంలో ఇల్లు పథకం విజయానికి నిదర్శనమే ఈ గృహప్రవేశం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.అశ్వాపురం, ప్రజా గొంతుక న్యూస్ జనవరి/ 14.తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా పేదల సమస్యలను విస్మరించి,ఇల్లు పేరుతో కేవలం హామీలకే పరిమితమైన పాలనకు తెరదించుతూ, పేదల జీవితాల్లో నిజమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.అశ్వాపురం గ్రామపంచాయితీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద లబ్ధిదారులు కడారి సరిత,వీరన్న కుటుంబానికి ఇల్లు మంజూరు అయి ఇంటి నిర్మాణం పూర్తయిన క్రమంలో మంగళవారం ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఇల్లు విషయంలో కాగితాలపై పథకాలు, ఫొటోలకు పరిమితమైన ప్రచారమే చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతమాటలు కాదు పనులు చేసి చూపిస్తోంది అని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకంనాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని,పేద కుటుంబాలకు ఆత్మగౌరవం,భద్రత, భవిష్యత్తుపై నమ్మకం కలిగించే చారిత్రాత్మక కార్యక్రమని అన్నారు.కడారి సరిత,వీరన్న కుటుంబం ఇంట్లో వెలిగిన దీపమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వచ్చిన నిజమైన ఫలితం అని గతంలో కలగా మిగిలిన ఇల్లు ఈ రోజు వాస్తవంగా మారింది అని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడంలోరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేదల ఇల్లు విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు అని నిజంగా అవసరమైనవారికే ఇల్లు అందాలనే దృఢ సంకల్పంతో ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు అని స్పష్టం చేశారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:13నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు గ్రామ పంచాయతీలో మహమ్మద్ ఉస్మాన్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి

## కల సాకారం : ఎమ్మెల్యే విజయరమణ రావు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ హయంలో పేదలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కనీసం 400 ఎస్ఎఫ్టి నుంచి గరిష్టంగా 600 ఎస్ఎఫ్టి వరకు ఉండేలా నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు.గత పాలకులు ఎన్నికల సమయంలో డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక చోట్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, కాంగ్రెస్ పాలనలో పట్టణం మరింత సుందరంగా మారుతుందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ నియామక పత్రాల అందజేత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలో ల్యాబ్ టెక్నీషియన్ నియామక పత్రాల అందజేత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ మెడికల్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డా. రాజీవ్, డా. జి. లత తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. రాజీవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల వ్యవధిలోనే వైద్య ఆరోగ్య శాఖలో 9,572 పోస్టులను భర్తీ చేయడం చరిత్రాత్మకమని తెలిపారు. అదేవిధంగా, వైద్య శాఖలోనే మరో 7,267 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుండటం ప్రభుత్వ వైద్య రంగ బలోపేతానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ సమర్థతకు, ప్రజాప్రతినిధుల నిబద్ధతకు స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుందన్నారు.ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా భారీ స్థాయిలో నియామకాలు చేపడుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహకు డా. జి. లత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంత్రులు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, సులభంగా అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, విద్యార్థులు, నియామక పత్రాలు పొందిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని నేతలు ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు.




# డయాబెటిక్ అల్సర్ పై ప్రత్యేక అవగాహన

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భారీ విద్యుత్ శాఖ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఖమ్మం శ్రీరక్ష హాస్పిటల్ యజమాని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ద్వారా శ్రీ కృష్ణంరాజు మెమోరియల్ (యూకే ఐ డి ఎఫ్ ఎఫ్ )ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహణ బృందం ఆధ్వర్యంలో మండలంలో వున్న పీహెచ్ సీ దెందుకూరు. పీహెచ్ సీ మాటూరుపేట. పిపి యూనిట్ లో పని చేస్తున్న వివిధ పారా మెడికల్ సిబ్బందికి ఫీల్డ్ లో గమనిస్తున్న షుగర్ పుండ్లు కల్గిన పాదాలు కల్గి ఇబ్బందులు పడుతున్న పేషెంట్ సౌలభ్యం కోసంవారిని గుర్తించి ఏ విధంగా ఆరోగ్య సేవలు అందించాలని డాక్టర్ జీ వెంకటేశ్వర్లు సంపూర్ణ ముగా పారా మెడికల్ సిబ్బందికి వివరించినారు.అదే విధంగా ఈనెల 20వ తేదీ న స్థానిక రెడ్డి గార్డెన్ లో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు భారీ షుగర్ వ్యాది గ్రస్తుల నివారణ వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుదని ఈ క్యాంపును షుగర్ వ్యాది గ్రస్తులు ఎక్కువగా ఉపయోగించుకొనే విధంగా చూడాలని వివరించినారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ పృథ్వి, డాక్టర్ వీరబాబు డాక్టర్ రామ్మోహన్ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, సుభాషిణి వివిధ పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే చెందుతుంది



-సర్పంచ్ శ్రీమతి ఆయేషా కమాల్...... ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు విద్యుత్ శాఖ డిఈ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కార్యక్రమం గురించి ప్రతి గ్రామంలో అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఖాజీపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఆయేషా కమాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకం దస్త్రం పైన మొట్టమొదటి సంతకం పెట్టిన ఘనత రాజశేఖర్ రెడ్డికి చెందుతుందని ఆ తర్వాత దానిని కొనసాగిస్తూ ప్రజాపాలనలో ఉచిత విద్యుత్తును ఇస్తున్న ఘనత రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వానికి మరియు డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి చెందుతుందని మొత్తంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకానికి సంబంధించిన పేటెంట్ హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే చెందుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి అనురాధ ఏఈ మైథిలి ఎస్ ఎల్ ఐ సత్యనారాయణ లైన్మెన్ బాబు సాహెబ్ లైన్మెన్ నాగరాజు లైన్మెన్ కృష్ణ లతో పాటుగా ఉపసర్పంచ్ అక్మల్ వార్డ్ మెంబర్ అఫ్రోజ్ గ్రామ పెద్దలు షాహిద్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ప్రసవాలు పెంచాలి:

## డీఎంహెచ్‌వో డా. కె. ప్రమోద్‌కుమార్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఆశా నోడల్ సూపర్వైజర్ల నెలవారీ సమీక్షా సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. ప్రమోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ప్రసవాలను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఫుల్‌టర్మ్ గర్భిణీని తప్పనిసరిగా ట్రాక్ చేసి, ఆమెతో కలిసి స్పష్టమైన ప్రసవ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులైన జీజీహెచ్ రామగుండం, డిహెచ్ పెద్దపల్లి, అలాగే సుల్తానాబాద్, మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనే ప్రసవం జరిగేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు, గైనకాలజీ నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రసవాల కోసం 102 వాహన సేవలను వినియోగించుకోవాలని, ఆశాలు గర్భిణీల వెంట ఆసుపత్రికి వెళ్లాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది గర్భిణీలు, రోగులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి సేవలపై నమ్మకం కలిగించాలని సూచించారు. క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు, అవసరమైన ఎక్స్‌రే స్క్రీనింగ్ చేయించాలని తెలిపారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్‌లో గుర్తించిన అనుమానితులకు స్క్రీనింగ్ చేసి చికిత్స ప్రారంభించాలని అన్నారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహించి, హైబీపీ, మధుమేహం ఉన్నవారికి మందులు అందించాలని ఆదేశించారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, ఆశా నోడల్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు.'బీజేపీపార్టీ మద్దూరు మండల నాయకులు మేక సుదర్మ'

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి13::మద్దూరు(దూల్మిట్ట)



ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగలన్నిటిలో తెలుగువారికి ముఖ్యమైన సంక్రాంతి పండుగ సందర్భంగా అందరికీ భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు అని భారతీయ జనతాపార్టీ మద్దూరు మండల నాయకులు మేక సుధర్మ తెలియజేశారు. భోగితో భోగభాగ్యాలు, సంక్రాంతితో ఆనందాలు, కనుమతో కొత్త సంతోషాలు ప్రతి ఇంటా నిండాలని వారు కోరారు. ముంగిళ్లలో అందమైన రంగవల్లులు, లోగిళ్లలో ఆనందపు వెలుగులు, జంగమ దేవరుల జేగంటలు , హరిదాసుల కీర్తనలు, భోగ భాగ్యాలు , సిరి సంపదలూ వెరసి అందరి జీవితాల్లో ఈ పండుగ తెచ్చే నూతన వైభవం వెల్లి విరియాలని ఆశిస్తూ, అందరికీ భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం14జనవరి2026



# విద్యా చైతన్య సదస్సు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని డాక్టర్ శ్యామల సోమరాజు దొర అన్నారు. దుమ్ముగూడెం మండలం దబ్బనూతల యూత్ ఐకాన్ ఆధ్వర్యంలో సోందే నరసింహారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన విద్య చైతన్య సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో విద్యార్థులకు పలు సూచనలు ఇస్తూ, తల్లిదండ్రులు కూడా వారి పిల్లలు విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగేలా, చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్సం నర్సింహారావు,సోందె రమేష్,గౌరవ అతిథులు వర్సా ముద్ద రాజు,తెల్లం రామకృష్ణ, బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్యామల రవివర్మ,ఎంపియుపియస్ హెడ్మాస్టర్ సౌందర్య,టీచర్ బాబూరావు, యూత్ ఐకాన్ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజు,సోందె సీతమ్మ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలి: అవగాహన కల్పించిన పోలీసులు

వెంకటాపురం జనవరి 13 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు ప్రయాణికులకు డ్రైవర్లకు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ. క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలనే లక్ష్యంతో నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల నివారణపై పోలీసులు వివరించారు. వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కే. తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియో గించాలని వారు సూచించారు. అలాగే పరిమితికి మించి ఓవర్లోడ్తో ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షేక్ షర్బుందీన్, తాలూకా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడం సాంబశివరావు, ఆటో డ్రైవర్లు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిష్ట భద్రత మధ్య వీరభద్రుడి బ్రహ్మోత్సవాలు.

400 పోలీసులతో భారీ బందోబస్తు...అడుగడుగునా సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా..ప్రజాగొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు పటిష్ట భద్రత మధ్య జరుగుతాయనీ ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీబీ కవిత, కాజిపేట్ ఏసిపి ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. అనంతరం డిసిపి మాట్లాడుతూ ఇద్దరు ఏసీపీలు, పదిమంది ఇన్స్పెక్టర్లు, 25 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, 350 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత మధ్య వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు.. అనంతరం పోలీసులకు వాళ్ళు సూచనలు చేశారు...




# సిపిఐ గోడ పత్రికలు ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఈనెల 18వ తారీఖున ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయాలని కోరుతూ అందుకు సంబంధించిన గోడపత్రికలను సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ రావులపల్లి రవికుమార్ మంగళవారం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులు కు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఎన్నో సంవత్సరాల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలకి జనం కదలటానికి సిద్ధంగా ఉన్నారని 100 సంవత్సరాలు కలిగిన సిపిఐ పార్టీ లో ఉండటం ప్రతి శ్రేణుడు గర్వంగా ఉన్నాడని అన్నారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు, సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, సీనియర్ నాయకులు నోముల రామిరెడ్డి , నరసాపురం సర్పంచ్ కుంజ కనక రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# టౌర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ -మడ్డి శ్రీనివాస్



సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు యువకులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మోతే గ్రామ సర్పంచ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మాసపురం ప్రశాంత్, వార్డ్ సభ్యులు అశోక్, నగేష్, మల్లేశం, బాలమణి ఈ కార్యక్రమంలో మంగలి శ్రీనివాస్, మడ్డి స్వామి గౌడ్, మడ్డి బిక్షపతి గౌడ్ , సిద్ధమైన స్వామి, వడ్ల శీను , చల్మెడ నరసింహులు, బెద్రమైన మురళి, నీల రాజు, మాయసు మురళి, పల్లపు కృష్ణ మోతే గ్రామ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# క్రీడల్లో రాణించి ఉన్నంత స్థాయికి ఎదగాలి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రీడలను ప్రోత్సహించాలని, విద్యార్థులు యువత క్రీడల్లో రాణించి ఉన్నంత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో సంక్రాంతి క్రీడ సంబరాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికిజనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు లకవత్ ధన్వంతి లక్ష్మీనారాయణ, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ,ఎస్సై హమీద్, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు పాల్గొని క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమి రేపటి విజయానికి నాంది పలుకుతాయని అన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ చీరల పంపిణీ చేయడం జరిగిందని పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రగతి క్లబ్ ఆర్గనైజర్ పోచంపల్లి శ్రీనివాస్ ,మండల యూత్ ఉపాధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు,సమ్మేశ్వర్ , మహేష్, అఖిల్ మాల, శివ, శ్రీకాంత్, అభి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# పంట కోత తర్వాత పొలాల్లో ఆహ్లాదకరమైన పల్లె దృశ్యం

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**ఓదెల మండలం జీలకుంట లో పంట కోత పూర్తైన అనంతరం పొలాల్లో కనిపించే ఈ దృశ్యం పల్లె జీవన సౌందర్యానికి అద్భుతమైన ప్రతిబింబంగా నిలుస్తోంది. బంగారు వర్ణంలో మెరిసే కోత పొలాలు, మట్టిలో మిగిలిన తేమ, నీటితో నిండిన కాలువలు రైతు చేసిన శ్రమను మౌనంగా గుర్తు చేస్తున్నాయి. ఉదయపు సూర్యకిరణాలు పొలాలపై పరుచుకుని ప్రకృతికి నూతన కాంతిని అందిస్తున్నాయి. ఆకాశంలో గుంపులుగా ఎగిరే తెల్లని పక్షులు ఈ దృశ్యానికి మరింత జీవం పోస్తున్నాయి.పంట చేతికి వచ్చిన ఆనందంతో పాటు రైతు ముఖంలో కనిపించే తృప్తి ఈ ప్రకృతి దృశ్యాల్లో ప్రతిఫలిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పంట కోత అనంతరం కనిపించే ప్రశాంతత, నిశ్శబ్దం మనసుకు హాయిని ఇస్తాయి. నగరాల హడావుడికి దూరంగా, ప్రకృతితో కలిసి జీవించే పల్లె జీవన విధానం ఎంత గొప్పదో ఈ దృశ్యం తెలియజేస్తోంది. భూమి--రైతు--ప్రకృతి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, మనం భూమిని గౌరవించాల్సిన బాధ్యతను గుర్తుచేస్తోంది. రైతు శ్రమే దేశానికి వెన్నెముక అనే సత్యాన్ని మరోసారి మన ముందుంచుతోంది.



# ప్రతిష్ట భద్రత మధ్య వీరభద్రుడి బ్రహ్మోత్సవాలు...

ప్రజాగొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు పటిష్ట భద్రత మధ్య జరుగుతాయనీ ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీబీ కవిత, కాజిపేట్ ఏసిపి ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. అనంతరం డిసిపి మాట్లాడుతూ ఇద్దరు ఏసీపీలు, పదిమంది ఇన్స్పెక్టర్లు, 25 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, 350 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత మధ్య వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు.. అనంతరం పోలీసులకు వాళ్ళు సూచనలు చేశారు..

# గోపాల మిత్రుల సేవలు వినియోగించుకోవాలి...



ప్రజా గొంతుకజనగామ మండలంలోని కళ్యాణ్ నగర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగినది. శిబిరమును గ్రామ ఉపసర్పంచ్ మాలోతు సిద్ధులు,స్థానిక పాలకేంద్ర అధ్యక్షులు రజనీకాంత్ ప్రారంభించడం జరిగినది.ఈ శిబిరమునకు **58** పశువులు రాగా వాటికి స్థానిక డాక్టర్ శ్రీకాంత్ గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది ముఖ్యఅతిథిగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారిసంపత్ రావు మరియు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దేవేందర్ హాజరైనారు కార్యనిర్వహణ అధికారి సంపత్ రావు మాట్లాడుతూ కళ్యాణ్ నగర్ గ్రామంలో లింగ నిర్ధారణ చేసినటువంటి సెమెన్ ను గోపాలమిత్ర వద్ద నుండి ఒకే రైతు ఉపయోగించుకొని సుమారు **10** ఆడదుడలను పొందడం హర్షనీయమని అదే విధంగా ఇంత చిన్నదైన కళ్యాణ్ నగర్ లో చాలామంది రైతుల వద్ద కేవలం ఆడదూడలు పుట్టే సెమెన్ చాలామంది రైతులు గోపాలమిత్ర వద్దనుండి ఉపయోగించుకొని ఎక్కువ రైతులు ఆడదుడలను పొందడం జరిగినది. స్వయంగా మేము చూసి ఎంతో సంతోషించామని ఇక్కడి రైతులకు కూడా చాలా సంతోషంగా ఉన్నారని మిగతా గ్రామా రైతులకు కూడా ఈ విధంగా గోపాల మిత్రుల సేవలు వినియోగించుకుని ఆడదుడలు పొందాలని అదేవిధంగా పాడిపశులకు పచ్చ గడ్డి అందుబాటులో ఉండే విధంగా చూసుకొని అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. అదేవిధంగా డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ పాడి రైతులు గ్రామాలలో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూడు నిలువని పశువులు ఏమైనా ఉంటే పశు వైద్య శిబిరాలలో వాటిని డాక్టర్ ద్వారా వ్యాధి నిర్ధారణలు చేయించుకొని సకాలంలో చూడలిచ్చే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. ఇట్టి శిబిరానికి స్థానిక విజయ డైరీ అధ్యక్షులు నీల రజనీకాంత్ పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా సూపర్వైజర్ ఏళ్ల జయపాల్ రెడ్డి గోపాల మిత్రులు కే పరశురాములు, ఈ అబ్బయ్య, పశు వైద్య సిబ్బంది నరసింహులు ,నజీరు మరియు గ్రామ వార్డు సభ్యులు సిహెచ్ వీరస్వామి స్థానిక పాలకేంద్ర కార్యదర్శి కన్నబోయిన శ్రీకాంత్ మరియు పాడి రైతులు పాల్గొని ఈ శిబిరమును విజయవంతం చేయడం జరిగినది.